రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



## భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలి : సిపి

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్ 7, (ప్రభాతవార్త) :** సైబరాబాద్ పరిధిలోని అల్వాల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్లో పోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఇలాసాగర్ ప్రభాకర్ పీహెచ్‌డీ సాధించినందుకు గాను సోమవారం సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర, ట్రాఫిక్ డీసీపీ టి.శ్రీనివాస రావులు అభినందించారు. మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లా మూడు చింతలపల్లి గ్రామానికి చెందిన ఇలా సాగర్ ప్రభాకర్, ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు శాఖలో ప్రముఖ రచయితలు చేసిన రచనలపై తెలంగాణ సామాజిక అంశాలను సబ్జెక్టుగా ఎంచుకొని ఫ్యాకల్టీ ఆఫ్ ఓరియంటల్ లాంగ్వేజ్ డీన్ డా.సీ ల్యానాయక్ పర్యవేక్షణలో పరిశోధన చేశారు.అంపశయ్య నవీన్ -ముదిగంటి సుజాతారెడ్డి నవలల్లోని తెలంగాణ సామాజిక జీవన చిత్రణ అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను పీహెచ్‌డీ లభించింది. ఈ సందర్భంగా పీసీ ప్రభాకర్ మర్యాదపూర్వకంగా సీపీ స్టీఫెన్ రవీంద్ర ను కలిశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మరింత ముందుకు సాగుతూ భవిష్యత్తులో ఉన్నత విజయాలు సాధించాలని సీపీ అభినందించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ తాను గతంలో టెలివిజన్ కార్యక్రమాలకు పలు రచనలను రాశానని తెలిపారు.

## ప్రభుత్వ పనులను పరిశీలించిన ఎంపీడీవో

**కొత్తూర్, నవంబర్ 7, ప్రభాతవార్త :** కొత్తూర్ మండలంలోని మక్తగూడ గ్రామంలో నిర్మిస్తున్న అంగన్‌వాడీ మరుగుదొడ్ల నిర్మాణాన్ని మండల ఎంపీడీవో శరత్‌చంద్రబాబు, గ్రామ సర్పంచ్ కాట్న రాజు, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్‌తో కలిసి సందర్శించి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ నర్సరీని కూడా సందర్శించి అక్కడ జరుగుతున్న మొక్కల పెంపకాన్ని పరిశీలిస్తూ వచ్చే విడత మొక్కల పెంపకానికి కావాల్సిన మొక్కలు తగు విధంగా సిద్ధం చేసి అందుబాటులో ఉంచాలన్నారు.



పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

## కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 7, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. జిల్లా నుంచి వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు జిల్లా కలెక్టరేట్‌కు విచ్చేసి ప్రజావాణి కార్యక్రమంలో వినతులు, ధరఖాస్తులు,ఫిర్యాదులను డిఆర్ఓ లింగ్యానాయక్‌కు అందజేశారు. ఆయనతో పాటు డిఆర్‌డిఓ పద్మజారాణి కూడ పాల్గొని వినతులను స్వీకరించారు. ఈ ప్రజావాణిలో ప్రజల నుంచి 42 వినతులు,ధరఖాస్తులు,ఫిర్యాదులు అందినట్లు ఆయన తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన వినతులు, ఫిర్యాదులు,ధరఖాస్తులపై జిల్లా సంబంధిత శాఖల అధికారులు స్పందించి వెంటనే పరిష్కరించటానికి చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ లింగ్యానాయక్ సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన డిఆర్ఓ లింగ్యానాయక్, పాల్గొన్న డిఆర్‌డిఓ పద్మజారాణి,పలువురు అధికారులు

# జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

**-రైతులను గొప్ప వారిని చేయటానికి ప్రభుత్వ కృషి**
**-మంత్రి సిహెచ్ మల్లారెడ్డి**

**శామీర్‌పేట, నవంబరు 7, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లాలో 11 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి సూచించారు. సోమవారం ఉదయం శామీర్‌పేట రైతు సేవాసహకార సంఘంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి విచ్చేసి ప్రారంభించారు. ఆ తరువాత మూడుచింతలపల్లి మండలంలో కేశవరం, ఉద్దెమర్రి గ్రామాల్లో వరి ధాన్యం కొనగోలు కేంద్రాలను మంత్రి మల్లారెడ్డి పర్యటించి ప్రారంభించారు. ఈ సందర్భంగ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ రైతులను గొప్ప వారిని చేయటానికి, వరి ధాన్యంను విక్రయించుకోవటానికి రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించటం జరుగుతుందన్నారు. వరిధాన్యంను విక్రయించుకున్న 72గంటల్లోనే రైతుల బ్యాంకు ఖాతాలో రూపాయలు జమ చేయటం జరుగుతుందన్నారు. ఎ గ్రేడ్ వరిధాన్యంకు క్వింటాలుకు 2060రూపాయలు, కామన్ రకం వరి ధాన్యంకు క్వింటాలుకు 2040రూపాయలు చెల్లించటం జరుగుతుందన్నారు. వరి ధాన్యంను కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకరావటానికి ఖాళీ బస్తాలు కూడ సిద్దంగ ఉన్నట్లు రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వం మోసం చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవటానికి వరిధాన్యంను కొనుగోలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రైతులు కేంద్రాల వద్ద ఇబ్బందులు పడకుండ అన్ని ఏర్పాట్లు చేయటం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, శామీర్‌పేట సొసైటీ చైర్మన్,డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, శామీర్‌పేట ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, వైస్‌ఎంపిపి సుజాత,ఎంసిపల్లి ఎంపిపి వి.హారికమురళీగౌడ్, జిల్లా అధికారులు రాజేందర్, శ్రీనివాస్, మండల రైతు బంధు అధ్యక్షులు కె.కృష్ణారెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్,డిసిఎంఎస్ మాజీ వైస్‌చైర్మన్ వంగ పెంటారెడ్డి, సొసైటీ వైస్‌చైర్మన్ ఎం.ఐలయ్యయాదవ్, పలువురు డైరక్టర్లు, ఆయా గ్రామాల సర్పంచులు యు.జ్యోతిబాల్‌రాంగౌడ్, వై.అనురాధరవీందర్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు డి.సాయిబాబు, ఎస్.అశోక్‌రెడ్డి, పి.నాగరాజు, సుగుణ, శామీర్‌పేట ఉపసర్పంచు ఎన్.రమేశ్, శామీర్‌పేట మండల టిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, మండలాల పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, శామీర్‌పేట మండల వ్యవసాయ అధికారి రమేశ్, ఎంసిపల్లి మండల తహసీల్దార్ వాణిరెడ్డి, సొసైటీ సిఇఓ వి.నర్సింలు, పలువురు వార్డుసభ్యులు, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



శామీర్‌పేట రైతు సేవా సహకార సంఘంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి, పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, సొసైటీచైర్మన్,డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు,జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, తదితరులు

# ఫిల్టర్ వాటర్ వద్దు... మిషన్ భగీరథ నీరు ముద్దు

**- వర్షాలు తగ్గాయి... రోడ్లు అభివృద్ధికి కోట్లది నిధులు**
**- మంత్రి సబితాఇంద్రారెడ్డి**

**మహేశ్వరం, నవంబర్ 7, (ప్రభాతవార్త) :**

మిషన్ భగీరథ నీరు స్వచ్ఛమైనవి, సురక్షితమైనవి నేను కూడా ఇంట్లో మిషన్ భగీరథ నీరే తాగుతానని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం మహేశవరం మండలం నాగారం నందుపల్లి, పడమటి తాండ గ్రామాల్లో సీసీ రోడ్లు, బీటీ రోడ్ల పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. నాగారంలో మన ఊరు మన బడి పథకం ద్వారా మంజూరైన పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం నాగారం ఉన్నత పాఠశాలలో మంత్రి మాట్లాడుతూ... ఫిల్టర్ వాటర్‌లో మినరల్స్ ఉండవని మిషన్ భగీరథ నీరే శ్రేయస్కరమని విద్యార్థుల ముందు మిషన్ భగీరథ నీరు తాగి విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రస్తుతం వర్షాలు తగ్గినందున రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని రోడ్ల మరమ్మతుకు కోట్లాది నిధులు విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగా నాగారం నుంచి నందుపల్లి 30లక్షలు, నందుపల్లి నుంచి తండా వరకు 28 లక్షలు, పడమటి తాండాలో 34 లక్షలతో పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో రాష్ట్రంలో 9వేల పాఠశాలకు మొదటి విడత 3500 కోట్లు రంగారెడ్డి జిల్లాలో 464 పాఠశాలలకు 200 కోట్లు వెచ్చించామని, నాగారం పాఠశాలకు కోటి రూపాయలు, మహేశ్వరం మండలంలోని 19 పాఠశాలలకు 5 కోట్ల 19 లక్షలు, కందుకూరు మండలంలోని 20 పాఠశాలలకు 2 కోట్ల 18 లక్షలు, బాలాపూర్‌లో 3 కోట్లతో మన ఊరు మన బడి కార్యక్రమాల్లో భాగంగా పనులు చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ తీగల అనితారెడ్డి, ఎంపీపీ కె.రఘుమారెడ్డి, వైస్ ఎంపీపీ ఆర్.సునితా, నాగారం ఎంపీటీసీ కుండె వెంకటేష్, సర్పంచి బి.లావణ్య, పీఏసీఎస్ ఛైర్మన్ పాండుయాదవ్, టీఆర్ఎస్ నాయకులు ఎ.రాజునాయక్, హెచ్.చంద్రయ్య, పి.అంబయ్యయాదవ్, లతీఫ్‌ఖాన్, రాములునాయక్‌లు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు పూజలు చేస్తున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి.

## కీసరగుట్టను సందర్శించిన వేలాది మంది భక్తులు



కీసరగుట్ట శ్రీభవాని రామలింగేశ్వరస్వామిని దర్శించుకుని పూజలు చేసిన భక్తుల దృశ్యం



కీసరగుట్టను కార్తీకమాసం సోమవారంతో భారీ సంఖ్యలో విచ్చేసిన భక్తజనం

**కీసర, నవంబరు 7, ప్రభాతవార్త**

కీసరగుట్ట శ్రీభవాని రామలింగేశ్వరస్వామిని సోమవారం వేలాది మంది భక్తజనం విచ్చేసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం కార్తీకమాసం సందర్భంగ కీసరగుట్ట శ్రీభవాని రామలింగేశ్వరస్వామిని వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో వేలాదిగ భక్తులు విచ్చేసి శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. కార్తీకమాసంను పురస్కరించుకుని కీసరగుట్టకు భారీ ఎత్తున భక్తులు విచ్చేయనున్నందున ట్రస్టు, అధికార యంత్రాంగం వారు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయటంతో గంటల తరబడిగా క్యూలీలో నిలబడి దర్శనం చేసుకున్నారు. కార్తీక మాసం సోమవారం కావటంతో భక్తులు విచ్చేసి శ్రీభవాని రామలింగేశ్వరస్వామిని దర్శించుకుని అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కీసరగుట్ట భక్తులతో ఉండి శివనామస్మరణతో మారుమోగింది. భక్తులతో కీసరగుట్ట కిటకిటలాడింది. కీసరగుట్ట ఆలయ ప్రాంగణంలో లింగాల వద్ద భక్తులు దీపాలు వెలిగించి అభిషేకాలు, పూజలు చేశారు. కార్తీకమాసం సందర్భంగ భక్తులు ప్రతి ఏటా కీసరగుట్టను సందర్శించి శ్రీస్వామి వారిని దర్శించుకోవటం ఆనవాయితీగా వస్తుంది.ఈ కార్తీకమాసం చివరి రోజు వరకు భక్తుల సందడి ఉంటుంది. అదే విధంగ ప్రతి సోమవారం మాత్రం భక్తులు భారీ సంఖ్యలో విచ్చేయటం జరుగుతుంది. ఉదయం నుంచి రాత్రి వరకు కీసరగుట్ట భక్తజనంతో కిక్కిరిసి ఉంది.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

**-రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ అనిల్ కుమార్**



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమీషనర్ అనిల్‌కుమార్

**వికారాబాద్, నవంబర్ 7, ప్రభాతవార్త:** ఈనెల 20 నుండి నిర్వహించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ అనిల్ కుమార్ తెలిపారు. సోమ వారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ నిఖిల, రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ రైస్ మిల్లర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలతో పాటు ధాన్యం నిల్వలకై అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. బియ్యాన్ని నేరుగా ఎఫ్‌సిఐకి అందజేస్తున్నందున రైస్ మిల్లర్లు నాణ్యమైన బియ్యాన్ని అందించేందుకు సాటెక్స్ మిషన్లు బిగించుకోవాలని తెలిపారు. పోషకాహార బియ్యం గింజలు మిక్సింగ్ చేసేందుకుగా బ్లెండింగ్ యంత్రాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన తెలిపారు. జిల్లాలో ఉన్న 58 రైస్ మిల్లర్ల యాజమాన్యాలు సహకరించి నిర్దేశించిన లక్ష్యాలు అధిగమించేందుకు తోడ్పడాలని ఆయన కోరారు. మిల్లర్ల సమస్యలు కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల ధాన్య సేకరణ జనరల్ మేనేజర్ రాజిరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి అశోక్‌కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్, పౌరసరఫరాల మేనేజర్ విమల, రైస్ మిల్లర్ల జిల్లా అసోసియేషన్ కార్యదర్శి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

## 100రోజులకు చేరుకున్న చందన్‌వెల్లి భూనిర్వాసితుల నిరసనలు

**షాబాద్, నవంబర్ 7, ప్రభాతవార్త :**

భూపరిహారం కోసం చందన్‌వెల్లి భూనిర్వాసితులు చేపడుతున్న ఆందోళన సోమవారానికి 100 రోజులు పూర్తి చేసుకుంది. ఈసందర్భంగా చందన్‌వెల్లి భూనిర్వాసితులు మాట్లాడుతూ.... అక్రమార్కులకు వంతపాడుతున్న అధికా రులు వెంటనే అర్హులైన రైతులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. మా తాతల కాలం నుండి భూమిని సాగుచేసుకు ంటూ జీవనం సాగిస్తున్న కుటుం బాలను భూములు తీసుకుని పరిహారం చెల్లించకుండా రోడ్డు పాలు చేశారని ఆవేధన వ్యక్తం చేశారు. అక్రమార్కులకు నష్టపరిహారం చెల్లించి, అరు ్హలైన రైతులను నట్టేట ముంచారన్నారు. తమకు పరిహారం అందే వరకు ఆందోళన విరమించేదిలేదన్నారు. ఇప్పటికైన అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అరు ్హలైన రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భూనిర్వాసితులు సంఘం అధ్యక్షుడు నీరటి ఆంజనేయులు, భూ నిర్వాసితులు ఉన్నారు.



హైతాబాద్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న చందన్‌వెల్లి భూనిర్వాసితులు

## ఆలయాల్లో వైభవంగా కార్తికమాసం దీపారాధన



శ్రీమహదేవుని ఆలయంలో దీపారాధనలో పాల్గొన్న మహిళలు



ఆలయంలో ఉసిరిచెట్టుకు దీపారాధన చేస్తున్న మహిళలు

**కొడంగల్,నవంబర్ 7ప్రభాతవార్త**

కార్తిక మాసాన్ని పురస్కరించుకొని కొడంగల్‌తో పాటు మండల పరిధిలోని వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి.కార్తిక సోమవారం సందర్బంగా మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దీపారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని శ్రీమహదేవుని ఆలయంలో హిందు వాహిని ఆద్వర్యంలో నిర్వహించిన దీపారాధనకు మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దీపారాధన చేపట్టారు.అలాగే గాడిబాయి శివాలయంలో అర్చకులు కిట్టు స్వామి అద్వర్యంలో దీపారాధన కార్యక్రమం వైభవంగా కొనసాగింది. స్థానిక వెంకటేశ్వర దేవాలయంలో ఆలయ గోపురం ముందు అర్చకులు దీపాలు వెలిగిస్తు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆలయ ఆవరణలో గల ఉసిరి చెట్టుకు పూజలు నిర్వహించి దీపాలు వెలిగించారు.ఈ సందర్బంగా ఆలయాల పరిసరాలు దీపాల కాంతులతో వెలుగొందుతున్నాయి.

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నవీన్

**-రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వనం పద్మ ఎన్నిక**
**-మేడ్చల్ జిల్లా నుంచి రాష్ట్ర కమిటీలో ఇద్దరికి చోటు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 7, ప్రభాతవార్త**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా మేడ్చల్ జిల్లా తపస్ అధ్యక్షులుగా పనిచేసిన గడప నవీన్ ఎన్నికయ్యారు. రాష్ట్ర కార్యవర్గంను మూడు సంవత్సరాల కోసం ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగ మేడ్చల్ జిల్లా నుంచి గడప నవీన్‌తో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వనం పద్మ ఎన్నికయ్యారు. మేడ్చల్ జిల్లా నుంచి గడప నవీన్‌కు, వనం పద్మకు రాష్ట్ర కమిటీలో అవకాశం కల్పించారు. రాష్ట్ర కమిటీలో అవకాశం కల్పించినందుకు వారు ఉపాధ్యాయ సంఘాల నాయకులకు, ఉపాధ్యాయులకు దన్యవాదాలు తెలిపారు.

# ఇష్టారాజ్యంగా రోడ్డు విస్తరణ పనులు

**-పాత రోడ్ డివైడర్‌లకే మెరుగులు**
**-నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్**
**- కేంద్రం నిధులు దుర్వినియోగం**
**- నాణ్యత లేని పనులను వెంటనే నిలిపివేయాలి**
**-జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మురళీగౌడ్**

**తాండూరు, నవంబరు 7, ప్రభాతవార్త:**

భారత్ మాల రోడ్ పరియోజన్ క్రింద కేంద్ర ప్రభుత్వం ఆద్వర్యంలో తాండూరు పట్టణంలో చేపట్టిన జాతీయ రహదారి విస్తరణ పనులు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఇష్టారాజ్యంగా కొనసాగిస్తున్నారని జిల్లా మాజీ గ్రంథాల సంస్థ చైర్మన్, బిజేపీ నాయకులు మురళీకృష్ణగౌడ్ ఆరోపించారు. తాండూరు పట్టణంలోని బస్టాండ్ నుండి శివాజీచౌక్ రూట్లో గౌతాపూర్ వరకు కొసాగుతున్న రోడ్డు పనులు అధ్వాన్నంగా నిర్వహిస్తున్నారని అన్నారు. గత దశాబ్దాల క్రితం రోడ్డు నిర్మాణానికి అంచనాలు తయారు చేసినప్పటికీ ప్రస్తుతం బిజేపీ ప్రభుత్వం జాతీయ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందని అన్నారు. కేంద్రం మంజూరు చేసిన నిధులను పూర్తిగా దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు. సంబంధిత కాంట్రాక్టర్ నాణ్యత లేని పనులు చేపడుతున్నారని, రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు మధ్యలో పాత డివైడర్‌లకే మెరుగులు దిద్దుతున్నారని అరోపించారు. గత 30 ఏళ్ల క్రితం నిర్మించిన డివైడర్‌లు శిథిలంగా మారినా వాటికే మెరుగులు దిద్దుతూ.. రిలింగ్ పనులు చేపట్టారని ఆరోపించారు. అంతేకాకుండా గత వారం రోజులుగా ఇందిరాచౌక్ నుండి బస్టాండ్ వరకు చేపట్టిన తారురోడ్డు పనులు నిబంధనల మేరకు జరగడం లేదని ఆరోపించారు. మూడు నెలల క్రితం వేసిన రోడ్డుపై మళ్ళీ పైపూతగా రోడ్డు వేయడం ఏంటని ప్రశ్నించారు. రోడ్డును పూర్తిగా తవ్వి నాణ్యతతో వేయాల్సిన కాంట్రాక్టర్ నాణ్యతలకు తిలోదకాలు ఇస్తున్నారని మండిపడ్డారు. నాణ్యత లేని పనులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. భారతీయ జనతాపార్టీ ఆద్వర్యంలో ఈ అక్రమాలను ఖచ్చితంగా ఎండగడతామని తెలిపారు. జాతీయ రహదారుల నిర్మాణ అధికారులకు, క్వాలిటీ కంట్రోల్ అధికారులకు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. టెండర్లు దక్కించుకొని పనులు చేస్తున్న కాంట్రాక్టర్‌కు స్థానిక నాయకులు బెదించి నాణ్యత లేని పనులు నిర్వహిస్తున్నారని తమకు సమాచారం ఉందని అన్నారు. కేంద్రం నిధులతో చేపట్టిన పనులకు కొందరు స్థానిక నాయకులు ఫోటోలకు ఫోజులు ఇస్తూ తామే ఆ పనులు చేపిస్తున్నట్లు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. నాణ్యతలేని పనులపై భారతీయ జనతాపార్టీ ఆద్వర్యంలో కాంట్రాక్టర్‌ను, సంబంధిత అధికారులను నిలదీస్తామని, అక్రమాలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని మురళీకృష్ణగౌడ్ పేర్కొన్నారు.

# అంగరంగ వైభవంగా సదర్ వేడుకలు

**- ముఖ్యఅతిథులుగా హాజరైన ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, యాదవ్ సంఘం నాయకులు**
**- చూపరులను ఆకట్టుకున్న దున్నరాజుల విన్యాసాలు**

**షాద్‌నగర్, నవంబర్ 7, (ప్రభాతవార్త) :**

షాద్‌నగర్ పట్టణంలో నిర్వహించిన సదర్ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆదివారం రాత్రి షాద్‌నగర్ పట్టణంలో జరిగిన సదర్ ఉత్సవాలకు స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, యాదవ్ సంఘం నాయకులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సదర్ ఉత్సవాల్లో దున్నారాజుల విన్యాసాలు, కళాకారుల ఆటపాటలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ శ్రీకృష్ణ భగవానునికి ప్రత్యేక పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అఖిల భారత యాదవ సంఘం నాయకులు రఘునాథ్‌యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదర్ ఉత్సవాల్లో పలువురు యాదవ సంఘం నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ... యాదవులకు ఎంతో ప్రత్యేకమైన వేడుక ఈ సదర్ ఉత్సవాలు అని నేడు ప్రతి గ్రామంలో ఈ వేడుకలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయని ఆయన అన్నారు. అన్ని వర్గాల వారు ఈ వేడుకలను జరుపుకుంటున్నారని, తనకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ముమ్ముందు ఇదే తరహాలో అన్ని వర్గాల వారు ఈ వేడుకలను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేశంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్, టీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు రాజ్యలక్ష్మీ, సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యం, కొత్తూరు జడ్పీటీసీ బంగారు రాములు, దేవేందర్‌యాదవ్, మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, యాదవ సంఘం నాయకులు చక్కటి వెంకటేష్‌యాదవ్, బేరి రాంచందర్‌యాదవ్, బర్ల జగదీష్‌యాదవ్, ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్, లక్ష్మీపతి యాదవ్, నడికూడ కుమార్‌యాదవ్, నక్క బాలరాజుయాదవ్, మల్లేశ్‌యాదవ్, కొండి యాదయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.





దున్నారాజుకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే, యాదవులు

# సంక్షేమ పథకాలే మునుగోడులో గెలిపించాయి: మంత్రి

## -ఘట్‌కేసర్‌లో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



ఘట్‌కేసర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న మంత్రి మల్లారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్లు పావని జంగయ్యయాదవ్, కొండల్‌రెడ్డి, కౌన్సిలర్లు

**ఘట్‌కేసర్, నవంబర్ 7, ప్రభాతవార్త:**
దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ యంనంపేట్ చౌరస్తాలోని మేడ్చల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. మంత్రి మల్లారెడ్డి ఘట్‌కేసర్, పోచారం మున్సిపాలిటీల చైర్‌పర్సన్లు ముల్లి పావని జంగయ్యయాదవ్, బోయపల్లి కొండల్‌రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, కౌన్సిలర్లతో కలిసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటికి సంబంధించి 23 మందికి, పోచారం మున్సిపాలిటీకి 19 మంది, ఘట్‌కేసర్ మండలానికి 32 మంది చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. ఉమ్మడి మండలంలో మొత్తం 74 చెక్కులు మంజూరు కాగా వీటిలో 58 కళ్యాణలక్ష్మి, 16 షాదాముభారక్ చెక్కులు ఉన్నాయి. ఈసందర్భంగా మంత్రి మట్లాడుతూ రైతుబంధు, రైతుభీమా, ఆసరా, దళితబంధు, ఉచిత విద్యుత్, షాదీబుహారక్, కళ్యాణలక్ష్మి వంటి పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు ఎంతో ప్రయోజనం కల్గిందన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమాలు టిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకు దోహదం చేశాయని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి కర్రె జంగమ్మ, మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, తహశీల్దార్ ఎన్.విజయలక్ష్మి, నాయబ్ తహశీల్దార్ సిహెచ్.భాస్కర్‌రెడ్డి, గిర్దావర్ అలేఖ్య, రైతుబంధు సమితి సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, జిల్లా సభ్యులు డొంకెన బిక్షపతిగౌడ్, చిలుగూరి మంకయ్య, సర్పంచులు ఒరుగంటి వెంకటేష్, కాలేరు సురేశ్, కొంతం వెంకట్‌రెడ్డి, వంగూరి శిశకంకర్, ఉపసర్పంచ్ అయిలయ్యయాదవ్, సహకార సంఘం డైరక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, కీసరగుట్ట డైరక్టర్ మెరుగు నరేశ్ గౌడ్, మున్సిపల్, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, మందడి సురేందర్‌రెడ్డి, నాగులపల్లి రమేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంపాల సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి, మాజీ సర్పంచులు కొమ్మిడి సత్యనారాయణరెడ్డి, కనపాల రాజేశ్, మాజీ ఎంపిటిసిలు కందుల కుమార్, మంకం రవి, చిల్కూరి గోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## కీసరలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



కీసరలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న ఎంపిపి ఇందిర, జడ్పీవైస్‌చైర్మన్ బి.వెంకటేశ,ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్,సభ్యులు, ఎంపిటిసిలు, సర్పంచులు తదితరులు

**కీసర, నవంబరు 7, ప్రభాతవార్త**
కీసరలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి విచ్చేసి ప్రారంభించారు. కీసర మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్‌చైర్మన్ బి.వెంకటేశ, ఎంపిపి ఎం.ఇందిర, ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్, సభ్యులు, జిల్లా అధికారులు, పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, పాల్గొన్నారు.

## మేడ్చల్ ఆలయాల్లో దీపార్చన



మేడ్చల్‌లోని సాయిబాబ దేవాలయంలో వెలిగించిన దీపాలు

**మేడ్చల్, నవంబర్ 7. ప్రభాతవార్త :**
కార్తిక పౌర్ణమి సందర్బంగా మేడ్చల్ పట్టణంలోని సాయిబాబ దేవాలయం, గడి మైసమ్మ దేవాయలం, గుండ్లపోచంపల్లిలోని లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో దీపార్చన సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయా దేవాలయంలో ఆలయ కమిటి సభ్యులు సౌకర్యాలు చేపట్టగా భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున ఆలయాలకు తరలివెల్లి దీపాలను వెలిగించారు. అనంతరం ఆలయంలో స్వామి వార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. దీంతో ఆలయాలు కిటకిటలాడాయి,ఈ కార్యక్రమంలో దాత్రిక సింహం,పూల నారాయణ,పెరక రమేష్,బాలు యాదవ్,చంద్రశేఖర్,సాంబమూర్తి రమేష్,మల్లేష్,కృష్ణమూర్తి పంతులు, మనోజ్, దివాకర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత



ప్రతాపసింగారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి మల్లారెడ్డి

**ఘట్‌కేసర్, నవంబర్ 7, ప్రభాతవార్త:**
రైతుల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషి దేశంలో ఎక్కడా లేదని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ప్రతాపసింగారంలో సోమవారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. జిల్లా పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో వానాకాలం పంట రైతుల నుంచి సేకరించేందుకు వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మంత్రితో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు కొబ్బరికాయలు కొట్టి ధాన్యం బస్తాను తూకం వేశారు. మంత్రి మాట్లాడుతూ రైతుబంధు, రైతుభీమా, ఉచిత విద్యుత్ వంటి పథకాలను సీఎం కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ఎఫ్‌సీఐ ధాన్యం సేకరణ చేయనప్పటికి ప్రభుత్వం చొరవ తీసుకొని రైతులు పండించిన ఏగ్రేడ్ రకానికి రూ.2,060, సామాన్య రకానికి రూ.2,040లు మద్దతు ధర చెల్లిందన్నారు. రైతులు మిల్లర్లు, దళారులను ఆశ్రయించకుండా ఇక్కడ ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని ధాన్యం విక్రయించాలని రైతులకు సకాలంలో డబ్బులు ఖాతాలో జమ చేసే విధంగా అధికారులు శ్రద్ధ వహించాలని సూచించారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహ్మారెడ్డి, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా రైతుబంధుసమితి అధ్యక్షులు నారెడ్డి నందారెడ్డి, డీసీఎంఎస్ వైస్‌చైర్మన్ మధుకర్‌రెడ్డి, ఏడిఏ వెంకట్‌రాంరెడ్డి, డీసీఎంఎస్ మేనేజర్ పాండురంగారావు, తహశీల్దార్ ఎన్.విజయలక్ష్మి, మండల రైతుబంధుసమితి సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, జిల్లా ఆర్‌బిఎస్ సభ్యులు ఉదారి వేణుగోపాల్, డొంకెన బిక్షపతిగౌడ్, చిలుగూరి మంకయ్య, వ్యవసాయాధికారి బాసిత్, సర్పంచులు ఒరుగంటి వెంకటేశ్‌గౌడ్, వంగూరి శివశంకర్, కొంతం వెంకట్‌రెడ్డి, ఎంపిటిసి మలిపెద్ది వెంకట్‌రాంరెడ్డి, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపిటిసి క ందుల కుమార్, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు నాగులపల్లి రమేశ్, ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఫోకస్ మానవ హక్కుల కౌన్సిల్ చైర్మన్‌గా రమేశ్ నియామకం

**ఘట్‌కేసర్, నవంబర్ 7, ప్రభాతవార్త:**
మేడ్చల్ జిల్లా ఫోకస్ హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ చైర్మన్‌గా సాల్వేరు రమేశ్ నియమితులయ్యారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ గ్రామానికి చెందిన రమేశ్ మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేస్తుండటంతో జిల్లా బాధ్యతలు అప్పగించారు. ఈమేరకు హైదరాబాద్‌లో సోమవారం జరిగిన ఫోకస్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎఫ్‌హెచ్‌ఆర్‌సీ) సమావేశంలో కౌన్సిల్ వ్యవస్థాపకులు కలిసినేటి ఆనంద్‌బాబు చేతుల మీదుగా రమేశ్ నియామకపత్రం అందుకున్నారు. ఈసందర్బంగా జిల్లా చైర్మన్‌గా తనను నియమించినందుకు ఆనంద్‌బాబుకు బొట్టు రమేశ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ హక్కుల ఉల్లంఘన, మహిళల రక్షణకు కృషి చేస్తామని తెలిపారు. 2009 విద్యాహక్కు చట్టాన్ని సక్రమంగా అమలు చేయడానికి పోరాటం చేస్తామని మానవ హక్కుల ఉల్లంఘన జరిగితె హక్కుల పరిరక్షణకు కృషి చేస్తామని రమేశ్ పేర్కొన్నారు.

## రైలుకింద పడి యువకుడి ఆత్మహత్య

**తాండూరు, నవంబరు 7, ప్రభాతవార్త:** రైలుకింద పడి ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన సోమవారం ఉదయం తాండూరు రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో వెలుగులోకి వచ్చింది. రైల్వే పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తాండూరు మంతట్టి రైల్వేమార్గంలో ఓ యువకుడి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు స్థానిక రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతుడు తాండూరు మండలం వీరశెట్టిపల్లి గ్రామానికి చెందిన గుడిసె విజయ్‌కుమార్ కుమారుడు గుడిసె ప్రసాద్(25)గా రైల్వే పోలీసులు గుర్తిం చారు. రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు భావిస్తున్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాం డూరులోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## ఇంటిపై నుంచి పడి మహిళ మృతి

**కొడంగల్,నవంబర్ 7ప్రభాతవార్త :** ఇంటిపై నుంచి పడి మహిళ మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి కొడంగల్ పట్టణ శివారులో చోటు చేసుకుంది.సంఘటనకు సంభందించి ప్రత్యక్ష సాక్షులు,గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు..మండలంలోని ఉడిమేశ్వరం గ్రామానికి చెందిప యాలాల లక్ష్మీ(42)తో పాఉ మరో ముగ్గురు మహిళలు కొడంగల్ పట్టణంలోని భవానీ ఇండస్ట్రీస్(రైస్‌మిల్లు)కు కూలీపని నిమిత్తం రావడం జరగింది.కూలీ సమయం అనంతరం సాయంత్రం వేళ రైసుమిల్లు యజమాని నూతనంగా నిర్మిస్తున్న ఇంటిపనులను చూసేందుకు ఇంటిపైకి వెళ్ళింది.అనంతరం కిందకు దిగుతున్న క్రమంలో జారీ పడడంతో లక్ష్మీకి తీవ్ర గాయాలైయ్యాయి.చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో హైద్రాబాద్‌కు తరలించే క్రమంలో మృతిచెందిందని తెలిపారు.కాగా లక్ష్మీ మృతిపై కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

నార్సింగి, నవంబర్ 7 ప్రభాతవార్త : గండిపేట మండలం కోకాపేట్ నగ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు శబరిమలకు పాదయాత్రగా బయలు దేరి వెళ్లారు. సోమవారం కోకాపేట ప్రాంతం హరిహర తనయుడైన అయ్య ప్పస్వామి శరణుఘోషతో మారుమ్రోగింది. అయ్యప్ప స్వాములు, వారి బంధుగణమంతా ఓం శ్రీ స్వామియే శరణమయ్యప్ప అంటూ పెద్ద పెట్టున నినదించారు. శాస్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం అయ్యప్ప స్వామి శరణుఘోష చేసుకుంటూ శబరిమలకు పాదయాత్రగా వెళ్లారు. ఈ స్వాములు శబరిమలకు సుమారు 30.రోజుల సమయం తరువాతనే చేరుకుంటా రని గురుస్వామి హరిశంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలంతో సమానంగా పరుగులు పెడుతున్న కంప్యూటర్ యుగంలో సైతం యువతలో భక్తిభావం పెరుగడం, ఆధ్యాత్మికతకు ఆకర్షితులవడం శుభ పరిణామమని పుర ప్రముఖులు, వయోజనులు అభిప్రాయపడుతున్నారు. భక్తిమార్గంలో పయనించిన వారికి ముక్తి తప్పకుండా లభిస్తుందన్నారు. దేహానికి ఆహారం ఎంత అవసరమో ఆత్మకు ధ్యానం అంతే అవసరమని, ప్రతీ ఒక్కరూ రోజులో కనీసం 15.నిమిషాలు ధ్యానం చేస్తే సకల దుర్గుణాలు దూరం అవుతాయన్నారు. గురుముఖంగా ధ్యానంను నేర్చుకొని క్రమం తప్పకుండా ఆచరిస్తే ఈ శరీరానికి ఎలాంటి రుగ్మతలు(రోగాలు) కూడా రావని తెలిపారు. ఆశ, ఆందోళనలే సర్వ రోగాలకు కారణమవుతున్నాయన్నారు. ధ్యానం చేసే వారిలో ఆశ, ఆందోళన వంటివి తగ్గిపోయి ఆరోగ్యం, ఆధ్యాత్మికం పెరుగుతాయని హరిశంకర్ గురుస్వామి వివరించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు అరికె మల్లేష్ యాదవ్, జంగారెడ్డి పాల్గొన్నారు.

### విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలి : పద్మావతి యాదవ్

నార్సింగి, నవంబర్ 7 ప్రభాతవార్త : విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని వృద్ధిలోకి రావాలని బండ్లగూడ జాగీర్ కార్పోరేటర్ క్యాతం పద్మావతి పాపయ్య యాదవ్ పేర్కొన్నారు. సోమవారం పీఅండ్‌టీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పద్మావతి యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పిస్తూ, నాణ్యమైన విద్యా బోధనను అందించేందుకు టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. సమైక్య పాలనలో కంటే ఇప్పుడు ప్రభుత్వ విద్యాలయాలలో విద్యా బోధన మెరుగు పడిందని, ఫలితాలు కూడా కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా వస్తున్నాయన్నారు. ఉపాధ్యాయులు సైతం పదో తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ ఉత్తీర్ణతా శాతం పెంచేందుకు అంకిత భావంతో పని చేస్తున్నారన్నారు. సర్కారు చర్యలకు తోడుగా స్వచ్ఛంద సంస్థలు, సమాజంలో ఆర్థికంగా స్థిరపడ్డ వారు విద్యార్థులకు చేయూతనిస్తే మరిన్ని మంచి ఫలితాలు వస్తాయని పద్మావతి యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోకుల్, ఉపాధ్యాయులు మంజూల, లక్ష్మీ, రాజులు నాయకులు పాపయ్య యాదవ్, పాల్గొన్నారు.

## పురానాపూల్ శివాలయంలో ప్రత్యేక పూజలు

చార్మినార్,నవంబరు 7 ప్రభాతవార్త : కార్తీక మాసం సందర్బంగా పురానాపూల్‌లోని శివాలయంలో వందలాది మంది భక్తులు శ్రీ పరమ శివునికి ప్రత్యక పూజలు,అభిషేకాలు జరిపారు.పాతబస్తీలోని పలు ప్రాంతాలలో ఉన్న శివ మందిరాలలో జరిగిన కార్తీక మాసం పూజలలో భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు చేయటానికి తరలి రావటంతో రద్దీ కనిపించింది.కాగా పురానాపూల్ దర్వాజ సమీపంలోని శివాలయంలో సోమ వారం రాత్రి పురానాపూల్, పార్దివాడ,దేవిబాగ్,గల్బవీధి,బహిరూపియా గల్లీ, పెట్లాబూర్జుతో పాటు పలు ప్రాంతాలకు చెందిన వందలాది మంది మహిళలు దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులకు ఇబ్బందులు కలగకుండ వసతులు ఏర్పాటు చేశారు.

### నాయి బ్రాహ్మణుల పొట్టగొట్టే కార్పోరేట్ సేలూన్లపై నిరంతర పోరు

కుత్బుల్లాపూర్, నవంబరు 7 ప్రభాతవార్త : కార్పొరేట్ సేలూన్ల ఏర్పాటును ప్రభుత్వం రద్దుచేసి కులవృత్తుల సంక్షేమానికి వెంటనే తోడ్పాటును అందించాలని కుత్బుల్లాపూర్ నాయి బ్రాహ్మణ సేవాసంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. మంగళవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం ఎదుట సేవాసంఘం ప్రతినిధులు పెద్దఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా సేలూన్లను నిర్వహిస్తూ జీవనాన్ని సాగిస్తున్న నాయి బ్రాహ్మణులకు ప్రభుత్వం పూర్తిమద్దతు ఇచ్చి వారి అభివృద్ధిలో భాగం పంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. నాయి బ్రాహ్మణుల కుల వృత్తిని, హక్కులను కార్పొరేరట్ సంస్థల కు పంచవద్దని డిమాండ్‌చేశారు. మార్కెట్‌లోని కార్పొరేట్ సేలూన్ల ప్రవేశం జరిగితే భారీ ఆందోళనకు దిగకతప్పదని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నాయిబ్రాహ్మణ సేవాసంఘం సంకల్పదీక్ష బి.శ్రీనివాస్ 579'(ఆఛ్లిక్)2021, ఏ.రేణయ్య, నాయి బ్రాహ్మణ ప్రధానకార్యదర్శి పరమేశ్, నాయి చైర్మెన్ రవిబాబు, క్రియాశీలక అధ్యక్షులు బి.సురేశ్ నాయి, కోశాధికారి మహేందర్ నాయి, మీడియా ప్రచార కార్యదర్శి బంటు ప్రవీణ్, సలహాదారులు బిక్షపతినాయి, ఉపాధ్యక్షులు ఎస్ఎంఎస సురేశ్‌నా యి, యు.హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాసం..భక్తులకు అన్నదానం



ఎదులాబాద్‌లో అన్నదానం చేస్తున్న దృశ్యం

**ఘట్‌కేసర్, నవంబర్ 7, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ గ్రామంలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భ్రమరాంబమల్లికార్జునస్వామి దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా నిత్యం ప్రత్యేక పూజలు ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం కార్తీకమాసంలో రెండోవారం సందర్భంగా ఆలయ ఆవరణలో సారవేణు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. అంతకుముందు ప్రజాప్రతినిధులు, నాయకులు, ధర్మకర్తలు, ప్రజలు స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ప్రతియేటా ఇక్కడ కార్తీక మాసంలో మల్లికార్జునస్వామికి ఘనంగా పూజలు నిర వ్వహిస్తుండటంతో పాటు ప్రతి సోమవారం అన్నదాతల సహకారంతో అన్నసంతర్పణ చేస్తున్నామని ధర్మకర్తలు తెలిపారు. దేవాలయ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి తమవంతు సహకారం అందించాలని వారు కోరారు.

### పేదల కోసం ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిభిరం

**హైదరాబాద్, నవంబర్ 7,ప్రభాతవార్త:**
కాన్సర్ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశ వ్యాప్తంగా క్యాన్సర్‌వ్యాధి దాని నివారణ లాంటి పలు అంశాలపై వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈసందర్భాన్ని పురస్కరించుని సోమవారం బంజారాహిల్స్‌లో విరించి కార్కినోస్ క్యాన్సర్ సెంటర్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో పలురకాల రక్త పరీక్షలతో పాటు అవసరమైవారికి ఎక్స్‌రే, హెచ్1ఎబిసి, హెచ్‌పివి వైరస్‌స్క్రీనింగ్ లాంటి పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారు. ఈసందర్బంగా రేడియేషన్ అంకాలజిస్టు డా. పోడూరి నారాయణమూర్తి మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిని ఎంత త్వరగా గుర్తించి వ్యాధి తీవ్రంకానీ దశలోనే చికిత్స అందించగలిగితే దాన్ని పూర్తిగా నయం చేయవచ్చుననానన రు. అయితే క్యాన్సర్ వ్యాధికి సంబంధించిన సంకేతాలను గుర్తించడంలో ప్రజల్లో అవగాహన లేకపోవడంతో వారు వ్యాధి ముదిరిన తర్వాత చికిత్సకు వస్తూ ప్రాణాంతక పరిస్థితి కొని తెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యకనతం చేశారు. దీనిపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

## శ్రీగాయిత్రీ మహాక్షేత్రంలో జ్వాలాతోరణం మహోత్సవం



.తూంకుంటలోని శ్రీగాయిత్రీ మహాక్షేత్రంలో జ్వాలాతోరణం మహోత్సవం,పూజలు జరిగిన దృశ్యం

**శామీర్‌పేట, నవంబరు 7, ప్రభాతవార్త**
తూంకుంటలోని శ్రీగాయిత్రీ మహాక్షేత్రంలో జ్వాలాతోరణం మహోత్సవ కార్యక్రమం జరిగింది. సోమవారం కార్తీకమాసంను పురస్కరించుకుని శామీర్‌పేట మండలం తూంకుంటలోని శ్రీగాయిత్రీ మహాక్షేత్రంలో ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు పాల్గొని ఆలయంలో పూజలు చేశారు. ఆలయ వ్యవస్థాపకులు మూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి.

## శామీర్‌పేటలోని శివాలయంలో సామూహిక సత్యనారాయణవ్రతాలు



శామీర్‌పేటలోని శివాలయంలో కార్తీక మాసం సందర్భంగ సామూహిక శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు జరిగిన దృశ్యం

**శామీర్‌పేట, నవంబరు 7, ప్రభాతవార్త**
శామీర్‌పేటలోని శివాలయంలో కార్తీకమాసం సోమవారంను పురస్కరించుకుని సామూహిక శ్రీసత్యనారాయణవ్రతాలు, ప్రత్యేక పూజలు జరిగాయి. శామీర్‌పేటలోని శివాలయంలో శ్రీభవాని రామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు,సామూహిక శ్రీసత్యనారాయణస్వామి పూజలు ఘనంగ జరిగాయి. ఆలయ ప్రధాన పూజారి జి.మురళీధర్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆ తరువాత అన్నదాన కార్యక్రమం జరిగింది.


**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATIOR ERRAGADDA, AT: HYDERABAD (SOUTH).**
**A.B.R.C.F. NO. 212 OF 2022**

Between :
M/s. KAPIL CHITS (HYD) PVT. LTD.
FAPT11P-21,Ameerpet BRANCH
...DISPUTANT
AND
Ms. K. Ramesh Naidu & OTHERS
...OPPONENT

To,
1. Mr. RAMESH NAIDU KODI DILA, S/o. Rama Krishnaiah, aged about: 29years, Occ: Police Constable Emp Code.3454 14th Battalion, R/o. ROOM NO.06, BHEEMUDU BARRACK VYAS NAGAR. MANCHIREVULU, RAJENDRA NAGAR, RR DIST,TELANGANA.
2. SURENDRA JANGITA, S/o. SUBRAMANYAM J, aged about 30 years, Occ: Police Constable Emp Code. 3306 9th Battalion, R/o. ROOM NO.6, VYSA NAGAR BHEEMUDU BARRACK, Rajendera Nagar, R R Dist., TELANGANA.
3. BHASKAR GUNDLURI, S/o. SREENIVASULU REDDY G, aged about 31 years, Occ: Police Constable Emp Code.3549 Thirupathi Urban, R/o. ROOM NO.6, VYSA NAGAR BHEEMUDU BARRACK MENCHIREVULU, Rajendranagar, Rr Dist,TELANGANA.
4. VENKATESH SAMANTULA, S/o. NARASIMMAPPADU S, aged about 30 years, Occ: Police Constable, Emp Code. 4064, 5th Battalion, R/o. ROOM NO.6, VYSA NAGAR BHEEMUDU BARRACK, Rajendra Nagar, Rr Dist., TELANGANA.
5. SREEKANTH MARKAAPURAM, S/o. CHANDRAIAH M, aged about 31 years, Occ: Police Constable Emp Code.3920 9th Battalion, R/o. ROOM NO.6, VYSA NAGAR BHEEMUDUBARRACK MANCHIREVULU, Rajendranagar, Rr Dist., TELANGANA.

Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of **Rs. 1,20,060/-.** You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the **15-11-2022 at 03:00 PM** filing which the matter will be decided exparte in accordance with law.

BY ORDER OF THE COURT.
**B.SRIHARI,**
ADVOCATE,
HYDERABAD.



**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATIOR ERRAGADDA, AT: HYDERABAD (SOUTH).**
**A.B.R.C.F. NO. 328 OF 2020**

Between :
M/s. KAPIL CHITS (HYD) PVT. LTD.
FMST03F-08,Khairathabad(M), BRANCH
...DISPUTANT
AND
Ms. B. Krishna & OTHERS
...OPPONENT

To,
1. Mr. Krishna Bade, S/o. Lachhulu, aged about 38 years, Occ: Advocate Clerk in High Court Hyderabad, R/o. H No. 1-2-361/6, Gaganmahal, Domalguda, Himayathnagar, Hyderabad,Telangana.
2. Mr. S. Satyanarayana Sangu, S/o. Baburao S, aged about 45 years, Occ: Office subordinate,Emp Code. 2595184, High Court Of Telangana Hyderabad, R/o. H No. 10-1-66-12/A,Tapavan Colony, Road No. 3, Karmanghat, Saroornagar, Rangareddy, Telangana.
3. Mr. Ibrahim Mohammed, S/o. Ismail md, aged about 60 years, Occ: Office Subordinate,Emp Code. 2595250, High Court of Telangana Hyderabad, R/o. H no. 8-8-450/B/27/1,Kumarwadi Colony, Fateshanagar, Hyderabad, Telangana.
4. Mr. Sudharshan Rasapaka, S/o. Vittal R, Aged about 39 years, Occ: Service Associate, Emp Code. 4109788, Unmatched Systems pvt Ltd Lower Tank Bund Hyderabad, R/o.HNo. 1-2-606/81A,Bandamarisamma Nagar, Near Indrapark,Hyderabad, Telangana. Bandamarisamma Nagar, Near Indrapark, Hyderabad, Telangana.

Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of **Rs. 87,638/-.** You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the **15-11-2022 at 03:00 PM** filing which the matter will be decided exparte in accordance with law.

BY ORDER OF THE COURT.
**B.SRIHARI,**
ADVOCATE,
HYDERABAD.



**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATIOR ERRAGADDA, AT: HYDERABAD (SOUTH).**
**A.B.R.C.F. NO. 443 OF 2021**

Between :
M/s. KAPIL CHITS (HYD) PVT. LTD.
FAPL17J-18, AMEERPET BRANCH
...DISPUTANT
AND
Ms. K. Prabhakar & OTHERS
...OPPONENT

To,
1. Mr. PRABHAKAR KORENKA, S/o K Pentaiah, aged about: 37years, Occ: Net Center And Dairy Form, R/o. H.NO.4-69, CHINTAPATLA, Yacharam, Ranga Reddy,TELANGANA.
2. RAGHURAM KORE, S/o BALAIAH K, aged about 42 years, Occ: Secondary Grade Teacher Emp Code.1923261, Z.P.H.S Iddampally, R/o. H.N.3-32, CHITTAMPAHAD,Nampally, NALGONDA, TELANGANA.
3. GANESH KUMAR BANDI, S/o LINGAIAH B, aged about 38 years, Occ: School Assistant Emp Code.1426626 Z.P.H.S Karmanghat, R/o. H.N.4-88, YACHARAM, CHITAPATLA, RANGAREDDY, TELANGANA.
4. RAMESH METHUKUPALLY, S/o RAMULU M, aged about 36 years, Occ: Conductor Staff No.220870 T.S.R.T.C Ibrahimpatnam, R/o. H.No.4-53, CHINTAPATLA,YACHARAM, RANGAREDDY, TELANGANA.
5. HARINATH MADARI, S/o YADAIAH M, aged about 46 years, Occ: Conductor Staff No.210262 T.S.R.T.C Ibrahim patnam, R/o. H.N.2-231, AMBEDKAR NAGAR, IBRAHIMPATNAM, RANGA REDDY, TELANGANA.
6. DILEEP KAYITHI, S/o VENKAT REDDY PERSONAL K, aged about 28 years, Occ: Private Employee, R/o. H.N.3-64, TIDEDU, VENKAMPETA, NALGONDA, TELANGANA.

Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of **Rs. 80,512/-.** You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the **15-11-2022 at 03:00 PM** filing which the matter will be decided exparte in accordance with law.

BY ORDER OF THE COURT.
**B.SRIHARI,**
ADVOCATE,
HYDERABAD.



**PUBLIC NOTICE**

The General public hereby informed that **Smt. VALLAPU MAJULA W/o. Late. Sri. VEERA SWAMY,** aged about 41 years, Occ: House Wife, R/o. H. No. 2-16, Majeedpur Village & Mandal, Medchal-Mallcajgiri District, Telangana State, has approached the Secunderabad Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to Smt. VALLAPU MAJULA and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the piece and Parcel of the Plot Bearing No. 03, admeasuring 200 Sq. yds., or equivalent to 167.20 Sq.mts., in Survey No. 59/^C, Situated at Majeedpur Village and Grampanchayath, Majeedpur Mandal, Medchal-Malkajgiri District, Regn. Sub-Dist: Shamirpet, Regn. Dist: Medchal-Malkajgiri, Telangana State and bounded by: NORTH : Open Plot belongs to Baireddy Kanthamma, SOUTH : Prajav Homes Venture EAST : 12' Wide Road, WEST: Open Plot belongs to Ettaboina Pochaiah in Sy. No. 59 Part.

**Sd/- P. SRINIVASA RAO**
**Advocate**
Flat No.A-14, Ground Floor, Srinivasa Heights Apts, Adarshnagar, Uppal, Hyderabad-39. Cell: **9346666438**



**PUBLIC NOTICE**

The General public hereby informed that **Smt. THAMMALI YASHODA W/o. Sri. THAMMALI CHANDRA MOULI,** aged about 35 years, Occ: House Wife, R/o. H.No.2-35, Venkatraopet, Thoguta Mandal, Siddipet District, Telangana State has approached the Secunderabad Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to Smt. THAMMALI YASHODA and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Open Plot No.7, admeasuring 165 Sq. yds., in forming part of Survey Nos.264/^A3/2, 264/^B/2, 264^A/2B, 264/^C/2, 264^A/1A, 264^A3/1, 264/^B/1, 264/^C/1, 265^B, 265/^A1, 267^A, Situated at Kyasaram Village, Gajwel Mandal, Siddipet District, Regn. Sub-Dist: Gajwel. Regis. Dist: Meadak at Sangareddy, Telangana State and bounded by: NORTH: Plot No. 5/Part, SOUTH : Plot No. 8, EAST : Plot No. 6, WEST : 30' Wide Road.

**Sd/- P. SRINIVASA RAO**
**Advocate**
Flat No.A-14, Ground Floor, Srinivasa Heights Apts, Adarshnagar, Uppal, Hyderabad-39. Cell: **9346666438**



**PUBLIC NOTICE**

The General public is hereby informed that our client Shriram City Union Finance Limited, Attapur Branch Hyderabad, is dealing with financing business in the course of business **SMT. SRIPATHI TEJASWINI W/O SRI SRIPATHI SRISAILAM** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e.,

**SCHEDULE OF THE PROPERTY**

All that the House Bearing No. 1-277/A, part and parcel of the Open Place, admeasuring 211-75 Square Yards or 177-02 Square Meters, in Survey No.219/^D/4, situated at Adraspally Village, Muduchintalapally, Medchal-Malkajgiri District under Adrasapally Grampanchayat and bounded by: North: 15'-0" Wide Road, South: House of Sripathi Anjaneyulu, East: House of Sripathi Narsimulu and West: Open Place of Sripathi Narsimulu, security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

**K. NAGA SRI VALLI**
**Advocate**
HIG-II, Block No.8, Flat No.5, Baghlingampally, Hyderabad-500044, Email: Nagasri_valli@yahoo.co.in Mobile: **9395375845**



**PUBLIC NOTICE**

The General public is hereby informed that our client Shriram City Union Finance Limited Ibrahimpatnam Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Sri. Gandikota Venkatesh, S/o. G. Shivaiah,** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his, property i.e. All that the piece and parcel of Residential Open Place in Premises of house bearing No.3-450, admeasuring 84 Sq.yards or equivelant to 72.23 Sq.mtrs, Situated at Chithapur Village, Manchal Revenue Mandal, Ranga Reddy District, Under Chithapur Gram Panchayath and Bounded as follows:- NORTH: House of Nampally Narsimha, SOUTH: House No.3-450 Part, EAST: House of Gorenkala Chandraiah, WEST: Road, towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

**Sd/- S. SRINIVAS RAO**
**A. SUPRIYA**
**Advocates**
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad-500 039. Cell: **9948104019**



**PUBLIC NOTICE**

The General public is hereby informed that our clinet Shriram City Union Finance Limited Ibrahimpatnam Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Sri. Doddi Krishna, S/o. D. Mallaiah,** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e. All that the piece and parcel of Residential house bearing No.3-4, admeasuring 235 Sq.yards or equivelant to 196.48 Sq.mtrs, having its plinth area 100 Sq.feets with A.C.C. Roof, in Gramakantam, Situated at Toolekalan Village, Ibrahimpatnam Revenue Mandal, Ranga Reddy District, Under Toolekalan Gram Panchayath and Bounded as follows:- NORTH: House of Koduri Ramulu, SOUTH: 12 Feet Wide Road, EAST: House of Koduri Buchamma, WEST: 4 Feet Lane, towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

**Sd/- S. SRINIVAS RAO**
**A. SUPRIYA**
**Advocates**
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad-500 039. Cell: **9948104019**



**PUBLIC NOTICE**

The General public is hereby informed that our client Shriram City Union Finance Limited Ibrahimpatnam Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Smt. Talari Ravali, W/o. Talari Satishchandra Mudiraj,** approached our client for finance and accepted to deposit her title deeds in respect of her property i.e. All that the piece and parcel of Residential house bearing No. 4-254, admeasuring 186 Sq.yards or equivelant to 155.51 Sq.mtrs, having its plinth area 720 Sq.feets with A.C.C. Roof, Situated at Arutla Village, Manchal Revenue Mandal, Ranga Reddy District, Under Arutla Gram Panchayath and Bounded as follows:- NORTH: House of Nella Krishnaiah, SOUTH: House of Talari Yadaiah, EAST: 12' Wide Road, WEST: 09' Wide Road, towards security for the loan availed by her. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

**Sd/- S. SRINIVAS RAO**
**A. SUPRIYA**
**Advocates**
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad-500 039. Cell: **9948104019**

## ఉపాధి హామీని సద్వినియోగం చేసుకోవాలి



గ్రామసభలో మాట్లాడుతున్న టెక్నికల్ అసిస్టెంట్ మల్లారెడ్డి

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 7,(ప్రభాతవారత్త):**
గ్రామాల్లోని రైతులు, ప్రజలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని టెక్నికల్ అసిస్టేంట్ మల్లారెడ్డి అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని చేగిరెడ్డి ఘనాపూర్, జిల్లెడు తదితర గ్రామాల్లో ఉపాధి హామీ ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చేగిరెడ్డి ఘనాపూర్ గ్రామసభలో పాల్గొన్న మల్లారెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లోని పేద, నిరుపేద ప్రజల అభ్యున్నతి కోసం ఉపాధి హామీ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిన్నట్లు ఆయన తెలిపారు. ఐదు ఎకరాల లోపు భూమి ఉన్న రైతులు తమ పొలాల్లో చదును చేసుకునేందు ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని అన్నారు. అలాగె జాబ్‌కార్డు కలిగి ఉన్న కూలీలకు గ్రామంలోనే పనులు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. కూలీలకు కొలతల ప్రకారం డబ్బులను ప్రభుత్వం చెల్లిస్తుందని ఆయన పెర్కొన్నారు. ముఖ్యంగా గ్రామంలో నీటి నిల్వ పనులు చేపట్టాలని అన్నారు. నీటి నిల్వ పనులు చేపట్టడం వల్లన గ్రామంలో భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు శివమౌళి, బాబురావు, టెక్నికల్ అసిస్టేంట్ దేవోజి, ఉపాధి హామీ కూలీలు తదితరులు ఉన్నారు.

## రైతులందరూ సంఘటితం కావాలి



సమావేశంలో మాట్లాడుతున్న భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు

**షాబాద్, నవంబర్ 7, ప్రభాతవార్త :**
సమస్యల పరిష్కారానికి రైతులందరం సంఘటితం అవుదామని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు గడిగే గజేందర్‌గౌడ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో రైతువేదికలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...సమస్యల పరిష్కారానికి రైతులందరం సంఘటితం అవుతామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో రైతులకు లక్ష రూపాయాల రుణమాఫీ, పంటల బీమా, ధరణిలో జరిగిన పొరపాట్లను ప్రభుత్వమే సరిదిద్దాలన్నారు. నవంబర్ 13న హైదరాబాద్‌లో పరేడ్ గ్రౌండ్‌లో తలపెట్టిన రైతు గర్జన కార్యక్రమానికి ప్రతి గ్రామం నుంచి రైతులు భారీగా తరలిరావాలని 2/3 పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు దండు యాదవరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు సత్యనారాయణరెడ్డి, రైతులు కృష్ణ, నర్సింహ్మారెడ్డి,చంద్రబాబు తదితరులు ఉన్నారు.

## కృత్రిమ ఇసుక తయారుపై చర్యలు తీసుకోవాలి

**తలకొండపల్లి నవంబర్7,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డి గ్రామంలో కృత్రిమ ఇసుక తయారు చేస్తున్నట్లు ఫిర్యాదు అందడంతో సోమవారం మండల ఏఆర్ఐ మంజుల ఆధ్వర్యంలో సంఘటన స్థలాన్ని పరిశీలించారు.జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఎన్నం రాజేందర్ రెడ్డి,సొంత పొలంలో కృత్రిమ ఇసుక తయారు చేస్తున్నట్లు సంబంధించిన పరికరాలు బోరు మోటార్,లభ్యమయ్యాయి.పొలంలో 12 ట్రిప్పుల ఇసుక మట్టి నిల్వ చేశారు.దీంతో డ్రంప్ చేసిన ఇసుకను తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు.దీంతో ఏఆర్ఐ మంజుల ఫిర్యాదు మేరకు సంఘటన స్థలంపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.

## అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది



కార్తీక పౌర్ణమి సందర్భంగా అందంగా ముస్తాబైన శివలింగం

**శంకర్‌పల్లి, నవంబర్ 7, ప్రభాతవార్త :**
అన్ని దానాల్లో కెల్లా అన్నదానం చాలా గొప్పదని సొసైటి చైర్మెన్ బద్ధం శశిదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ వెంకటరాంరెడ్డి తెలిపారు. సోమవారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని చిన్న శంకర్‌పల్లి శివాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా డి.శ్రీనివాస్‌రెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... కార్తీక పౌర్ణమి రోజున అన్నదానం చేయడం సంతోషకరమన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు గోవర్దన్‌రెడ్డి గురుస్వామి, పాండురంగారెడ్డి గురుస్వామి, అప్పిరెడ్డి, స్వామి, సి.హెచ్ భాస్కర్‌స్వామి, పాండురంగారెడ్డి స్వామి, జగన్‌గౌడ్, టిల్లు, మహేష్‌రెడ్డి, మాధవరెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో కబ్జా కోసం బాధితుల ప్రయత్నం

**కొందుర్గు, నవంబర్ 7, (ప్రభాతవార్త) :**
ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వం కేటాయించిన ప్రబుత్వ బూమిని కబ్జా చేసేందుకు లబ్ధిదారులు ప్రయత్నాలను ప్రారంభించారు. కొందుర్గు (తూర్పు) పట్లే సర్వేనెంబర్ 277లోని ప్రభుత్వ భూమిని 2007 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రబుత్వం 70 మందికి ఇంటి స్థలాలకు కేటాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. అప్పట్లోనే కొంత మంది అక్కడ బెస్‌మెంట్ల వరకు ఇంటి నిర్మాణాలు చేపట్టారు. కాని తమకు పట్టా ఇచ్చారు కాని ప్లాట్ చూపించాలని పలు దఫాలుగా బాధితులు ఉద్యమాలు చేసి, అధికారులకు వినతి పత్రాలు ఇస్తునే ఉన్నారు. ఓపీటీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బుద్దల జంగయ్య ఆధ్వర్యంలో సోమవారం లబ్ధిదారులు ప్రభుత్వ భూమిలోకి ప్రవేశించి ఇండ్ల నిర్మాణాల కోసం భూమి చదును పనులు చేపట్టారు.

**సమగ్ర పరిశీలన చేస్తాం : తహసీల్దార్**

ఇంటి స్థలాల కేటాయించిన భూమి గూర్చి సమగ్రంగా పరిశీలిన చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని ఆనంతరం ఉన్నతాధికారుల ఆదేశాలనుసారం ఏమి చేయాల్లో ఆలోచిస్తామని స్థానిక తహసీల్దార్ రమేష్ కుమార్ తెలిపారు. గిర్దావరులు శివకుమార్, మహేందర్‌గౌడ్‌లు సంఘటన స్థలానికి వెల్లి లబ్ధిదారులతో మాట్లాడారు.



ఏనెగడ్డలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న బుద్దల జంగయ్య

# షాద్‌నగర్ అభివృద్ధికి కృషి చేయాలి

**- నూతన కమిషనర్‌కు కాంగ్రెస్ నాయకుల విన్నపం**



కమిషనర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**షాద్‌నగర్, నవంబర్ 7, (ప్రభాతవార్త) :**
ఇటీవల బదిలీపై వచ్చి షాద్‌నగర్ మున్సిపల్ కమీషనర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంకన్నను సోమవారం షాద్‌నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బాబర్‌ఖాన్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందెమోహాన్, ఖదీర్, సీనియర్ నాయకుడు బాదేపల్లి సిద్దార్థ తదితరులు నూతన కమీషనర్ వెంకన్నను శాలువ, పూలబొకేతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు కమీషనర్‌కు షాద్‌నగర్ పట్టణంలో నెలకొన్న సమస్యలను కమీషనర్ దృష్టికి తీసుకువచ్చారు. సీనియర్ నాయకుడు బాబర్‌ఖాన్ మాట్లాడుతూ... మున్సిపల్‌లో ఆధాయం గణనీయంగా ఉన్నప్పటికీ గత అధికారుల నిర్లక్ష్యం ప్రజాప్రతినిధుల కొన్ని అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆయన వివరించారు. గతంలో జరిగిన అనేక పొరపాట్లు మళ్లీ జగరకుండా చూడాలని కమీషనర్‌ను కోరారు. యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ... రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవలు అందించడానికి ఎళ్లవేళలా పట్టణాభివృద్ధికి తమ వంతు సహాయ సహాకారాలు అందించాలని కమీషనర్‌ను కోరారు. సానుకూలంగా స్పందించిన కమీషనర్ వెంకన్న అందరి సహాయ సహాకారాలతో పట్టణాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మురళీమోహాన్, కొప్పునురి ప్రవీణ్ కుమార్, శంకర్, బచ్చలి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## హిత చింతక్ అభియాన్ ప్రారంభించిన విశ్వహిందూ పరిషత్



హిత చింతక్ అభియాన్ ప్రారంభింస్తున్న విశ్వహిందూ పరిషత్ సభ్యులు

**కొత్తూర్, నవంబర్ 7, ప్రభాతవార్త :**
కొత్తూర మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హిత చింతక్ అభియాన్ కార్యక్రమాన్ని నేటి నుంచి ప్రారంభించడం జరిగింది. ఈసందర్భంగా భజరంగ్‌దళ్ మండల సంయోజక్ శివ కుమార్‌చారి మాట్లాడుతూ.... విశ్వంలో ఉన్నటువంటి హిందువుల మితం కోసం ఈహిత చింతక్ అభియాన్ ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించడం జరుగుతుందన్నారు. విశ్వహిందూ పరిషత్ సమాజ సంస్కరణ, సేవ, సురక్ష అనే లక్ష్యాలతో 1964వ సంవత్సరంలో ప్రారంభమైందని, అప్పటి నుండి నేటి వరకు అనేక విభాగాలతో హిందూ వ్యతిరేక శక్తులు, అన్యమత కుట్రలను తిప్పికొడుతూ హిందూ సమాజాన్ని జాగరణ పేరుతో సంఘటితం చేయడానికి ఈ సంస్థ కృషి చేస్తుందన్నారు. విశ్వహిందూ పరిషత్‌లో యువ విభాగం భజరంగ్‌దళ్ యువతను సంఘటితం చేసి సేవా సురక్ష సంస్కార్ సంస్కారాన్ని వారిలో నింపి వాళ్లను దర్మరక్షణ వైపు నడపడానికి కృషి చేస్తుందన్నారు. విశ్వహిందూ పరిషత్‌లో యువ విభాగం భజరంగ్‌దళ్ యువతను సంఘటితం చేసి సేవా సురక్ష సంస్కార్ సంస్కారాన్ని వారిలో నింపి వాళ్లను ధర్మ రక్షణ వైపు నడపడానికి కృషి చేస్తుందన్నారు. గోరక్ష, మతమార్పిడిలను ఆపడం, మాతృభూమి రక్షణ హిందూ మందిరాల రక్షణ కోసం నిత్యం పనిచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో సహ సంయోజక్ సందీప్‌సింగ్, గోరక్షక్‌దళ్ సభ్యులు శ్రీనివాస్, నరేష్, శ్రీకాంత్, హర్షయాదవ్, జస్వంత్ ఉన్నారు.

# అభివృద్దే టిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

**సీసీ రోడ్లు, అండర్‌డ్రైనేజ్ ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య,**



ఎత్బార్‌పల్లి గ్రామంలో సీసీరోడ్లు, అండర్‌డ్రైనేజ్‌లను ప్రారంభించిన ఎమ్మెల్యే యదయ్య

**మొయినాబాద్ 7, ప్రభాతవార్త :**
అభివృద్దే లక్ష్యంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు, సోమవారం మండలంలోని ఎత్బార్‌పల్లి, నక్కలపల్లి గ్రామాల్లో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజ్ పనులను ఎమ్మెల్యే యాదయ్య చేతుల మీదుగా ప్రారంభించారు, ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏక్కడాలేని విధంగా ప్రజల అవసరాలను తీర్చుతు, తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలను అభివృద్ది చేస్తు, ప్రజలకు ఇబ్బందులు కాకుండా సౌకర్యాలను కల్పించి అభివృద్ది చేయడమే టీఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్య అక్ష్యం అని అన్నారు, మండలంలోని ఎత్బార్‌పల్లి గ్రామంలో మొత్తం 15 లక్షల రూపాయల బడ్జేట్‌తో సీసీరోడ్ల నిర్మాణం, అండర్ డ్రైనేజ్ పనులను పూర్తిచేశామన్నారు, 125 మీటర్ల రెండు సీసీరోడ్లు, 225 మీటర్ల అండర్‌డ్రైనేజ్‌ల శిలాపల్కాన్ని గ్రామ సర్పంచ్ ఏర్పాటుచేసి, ప్రారంబోత్సవం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఎత్బార్‌పల్లి సర్పంచ్ నవనీతరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఫండ్, మరియు ఎన్‌ఆర్‌జీఎస్ ఫండ్ ఇవ్వడంతో గ్రామంలో అభివృద్ది పనులను ప్రారంభించామని, టీఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్యే యాదయ్య మా గ్రామ అభివృద్దికి ఎంతో కృషిచేశారన్నారు, అనంతరం నక్కలపల్లి గ్రామంలో 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు, సర్పంచ్ స్వప్నకుమారి అంజయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రారంభ కార్యక్రమనికి ముఖ్యఅతిథిలుగా ఎమ్మెల్యే హజరయ్యారు, ఆయన చేతులమీదుగా పనులను ప్రారంభించారు. 125 మీటర్ల పొడువు సీసీరోడ్డును 4గు భాగాలుగా విభజించి మాసుల చెన్నయ్య ఇంటి వద్ద నుండి బీటి రోడ్డు వరకు సీసీరోడ్డును ప్రారంభించనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసి కాలే శ్రీకాంత్ ఎంపీపీ నక్షత్రం జేవంత్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, ఉపాధ్యాక్షుడు గునుగుర్తి జేవంత్, సర్దానగర్ మార్కెట్ వైస్ చెర్మెన్ దప్పురాజు, ఎండీ రహుఫ్, ఉపసర్పంచ్ రాజు, ఎంపీడివో సంధ్య వార్డు మొంబర్లు గోపాల్, ప్రవీణ్, శామల, శ్రీకాంత్ రెడ్డి, చానుకుమార్, ప్రవీణ్, అశ్విణి, మాజి ఎంపీటీసి రాములు, సుదర్శన్ రెడ్డి, షేక్ నవహిమ్, జి.రాజు, బి.రత్నకర్ రెడ్డి, గౌరి రవి, ఎస్ రాజు, శ్రీకాంత్, మహేందర్, మిట్టు, క్రిష్ణ పాల్గొన్నారు.

## కుంగ్ ఫూ 4వ ఛాంపియన్‌షిప్

**-కుంగ్‌ఫూ ఓవరాల్ చాంఫియన్‌షిప్‌ను**

**చేవెళ్ల గురుకుల బాలికల పాఠశాల కైవసం**



**మొయినాబాద్, నవంబర్ 7, ప్రభాతవార్త :**
జపాన్ షోటోఖాన్ కరాటే ఆధ్వర్యంలో నిర్వహించిన కుంగ్‌ఫూ 4వ ఛాంపియన్ షిప్ పోటీల్లో మండలంలోని తోల్కట్ట గ్రామ రెవెన్యూలో గల చేవెళ్ల గురుకల స్వేఛ్చా బాలికల పాఠశాల విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్ షిప్‌ను కైవసం చేసుకున్నారు. ఆదివారం వికారాబాద్‌లోని కోండబాలక్రిష్ణ రెడ్డి గార్డెన్ పంక్షన్ హాల్ లో మాస్టర్ జపాన్ షోటోఖాన్ కరాటే, అసోషియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 4వ నేషనల్ మరియు కుంగ్ ఫూ ఛాంపీయన్‌షిప్ 2022 కరాటే పోటీలు నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో మొత్తం 200 మంది పాల్గోన్నారు. ఈ పోటీల్లో చేవెళ్ల పాఠశాల విద్యార్థులు 27 మంది విద్యార్థులు పాల్గోన్నారు, అందులో 8 మంది విద్యార్దులకు గోల్డ్‌మోడల్, 7గురు విద్యార్థులకు సిల్వర్‌మోడల్, 12 మంది విద్యార్దులకు బ్రోంజ్‌మోడల్ సాధించారు. మొత్తంగా ఛాంపియన్‌షిప్‌లో అత్యుత్తమ ప్రతిభను కనపరిచినందుకు కుంగ్ ఫూ కరాటే ఓవరాల్ ఛాంపీయన్‌షిప్ చేవెళ్ల గురుకుల స్వేఛ్చా పాఠశాల విద్యార్దినీలు కైవసం చేసుకున్నారు, సోమవారం పాఠశాలకు వచ్చిన విజేతలను ప్రిన్సిపల్ రమాదేవి, విద్యార్దులకు ఘణంగా విద్యార్దులతో చప్పట్లు కేరింతలతో స్వాగం పలికించారు, అనంతరం విద్యార్దులకు మెడల్స్‌ను, బహుమతులను, సర్టిఫికెట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రమాదేవి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు కరాటే నేర్చుకోవడం వలన వాళ్లల్లో ఆత్మశిశ్వాసం, ఆత్మరక్షణ మెలుకువలు పెరుగుపతాయని తెలియజేసారు, ఇలాంటి పోటీల్లో పాల్గోనడం వల్ల విద్యార్దుల ఆత్మస్థైర్యం పెంపొందుతుందన్నారు, భవిష్యత్తులో వారి ఆత్మసంరక్షణను వారే పోందగలరని తెలియజేసారు, కరాటే పోటీలకు విద్యార్దులకు సన్నద్దం చేసిన కరాటే మాస్టర్ ఎన్. రాములు, పిఈటి ఉపాధ్యాయులైన ఎమ్ఎస్ ప్రత్యూష, సవితలను ప్రిన్సిపల్ శాలువాతో సత్కరించారు. విద్యార్దులను గురుకులాల కార్యదర్శి రోనాల్డ్‌రోస్ అభినందించారు.కార్యక్రమంలో ఉపద్యాయ బృందం, విద్యార్థులుపాల్గోన్నారు,

## తలకొండపల్లి మండలంలో టిఆర్ఎస్ సంబరాలు



టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకుంటున్న నాయకులు

**తలకొండపల్లి నవంబర్7,ప్రభాతవార్త :**
మునుగోడు ఉప ఎన్నికలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఘన విజయం సాధించడంతో తలకొండపల్లి మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో టపకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్,మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు,శంకర్ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు నర్సింహ,ఎఎంసి డైరెక్టర్ శేఖర్,జగన్ రెడ్డి,మల్లేష్ యాదవ్,సజ్జు పాషా, మల్లేష్,సత్యం బాల కుమార్ గౌడ్,మధు యాదవ్,స్వామి గౌడ్,శ్రీధర్ రెడ్డి, పర్వతాలు,రాజురెడ్డి,పాండు,చెన్నకేశవులు,రాజు,మహేష్, మల్లేష్,శ్రీను, పాల్గొన్నారు.
**దేవుని పడకలలో :** మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామంలో మునుగోడులో టిఆర్ఎస్ గెలుపు పట్ల కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు.టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్ ఆధ్వర్యంలో గ్రామంలో టపాకాయలు కాల్చి బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలు కెసిఆర్ వైపు ఉన్నారని మునుగోడు ఎన్నికల నిదర్శనమని వారు ఈ సందర్భంగా తెలిపారు. టిఆర్ఎస్ గెలుపు పట్ల దేవుని పడకల్ గ్రామంలోని తలకొండపల్లి మండల బిజెపి పోలెమోని హరికృష్ణతో పాటు పదిమంది బిజెపి కార్యకర్తలు టిఆర్ఎస్‌లో కుమ్మరి శంకర ఆధ్వర్యంలో టిఆర్ఎస్‌లో చేరారు.తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ , రాంపూర్ ,మెదక్‌పల్లి ,గట్టుఇప్పలపల్లి తలకొండపల్లి చుక్కాపూర్ గ్రామాల్లో టిఆర్ఎస్ కార్యకర్తలు టపాకాయలు బాణాసంచాతో ఆయా గ్రామాల్లో సందడి చేశారు. బిజెపి నాయకులు ఎన్ని జిమ్మిక్కులు చేసిన తెలంగాణ ప్రజలు కెసిఆర్ వైపే ఉన్నారంటూ వారు ఆనందం వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల టిఆర్ఎస్ కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.

## లారీ బీభత్సం..

**-తప్పిన ప్రమాదం..**

**-బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే ఆనంద్**



ఘటనకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఆనంద్

**వికారాబాద్, నవంబర్7, ప్రభాతవార్త:**
ఓ లారీ భీభత్సం సృష్టించింది. అతివేగం కారణంగా ఓ ఇంటి లోపలికి దూసుకు వెళ్ళింది. ఎలాంటి ప్రాణ నష్టం జరుగకోవడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆలంపల్లి రోడ్డులో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం..వికారాబాద్ నుంచి సదాశివపేట్ వైపు వెళ్తున్న టీఎస్13యూబి 5636 నెంబరు గల లారీ ఆదివారం అర్ధ రాత్రి సమయంలో ఆలంపల్లి మలుపు వద్ద గల ఓ ఇంటిలోకి అతివేగంగా వస్తూ ఇంటి ప్రహరీగోడను ఢీకొని ఇంటిలోకి దూసుకెళ్ళింది. ఇంటివారికి భారీ శబ్దం వినిపించడంతో ఏం జరుగుతుందో తెలియక ఆ ఇంటివారు ఒకటే పరుగులు తీశారు. కాసేపు తేరుకున్నాక లారీ డ్రైవర్ వైపు వచ్చారు.లారీ డ్రైవర్‌ను మందలించి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు.విషయం తెలుసుకున్న వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ బాధితులను పరామర్శించారు.మరోసారి ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## సమస్యల పరిష్కారానికే శుభోదయం



ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే, జడ్పీటీసీ

**షాబాద్, నవంబర్ 7, ప్రభాతవార్త :**
గ్రామాల్లో ప్రజాసమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కారానికి శుభోదయం కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. సోమవారం షాబాద్ మండల పరిధిలోని బోడంపహాడ్, అంతారం గ్రామాల్లో పర్యటించి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిశీలించి, స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కొన్ని చోట్ల విద్యుత్, డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అంతారంలో పెన్షన్లు చాలా మందికి రావాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు. గ్రామంలో పురాతన వాటర్ ట్యాంకు ఉందని, కొత్త _ది నిర్మించాలని తెలి పారు. త్వరలోనే గ్రామాల్లోని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్‌రావు, ఉపాధ్యక్షుడు చెన్నయ్య, సర్పంచులు కృష్ణారెడ్డి, యాదమ్మజంగయ్య, ఎంపీటీసీ సరళారాంచంద్రారెడ్డి, నాయకులు నక్క శ్రీనివాస్‌గౌడ్, మధుసూదన్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, యాదిరెడ్డి, ఇనాయత్, ఎంపీడీవో అనురాధ, ఎంపీవో హన్మంత్‌రెడ్డి,డీఈ, ఏఈలు శ్రీదివ్య, నరేందర్, శారధ, ఏవో వెంకటేశం, గ్రామస్థులు ఉన్నారు.

## చుక్కాపూర్‌లో విద్యార్థులకు టిడి వ్యాక్సిన్



విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

**తలకొండపల్లి నవంబర్7,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామ పంచాయతీ ప్రైమరీ హైస్కూల్‌లోని 10 సంవత్సరాల నుండి 16 సంవత్సరాలు విద్యార్థులకు టిడిఎస్ వ్యాక్సిన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి టిడిఎస్ వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి కిష్టమ్మ, యాదయ్య,బుజ్జయ్య,దశరథం,పర్వతాలు,అంగన్‌వాడీ సిబ్బంది,పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**తలకొండపల్లి నవంబర్7,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండలం హర్యా నాయక్ తండా గ్రామ పంచాయతీలోని ఉంలా తండాకు చెందిన హథీరాం మాతృమూర్తి ఉంలా గత కొన్ని రోజులుగా ఆనారోగంతో బాధపడుతూ మరణించారు.విషయం తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దహన సంస్కారాలకు 3వేల రూపాయలను ఆర్థిక సాయంగా సర్పంచ్ గోపాల్ నాయక్ చేతుల మీదుగా అందజేశారుఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నారాయణ,ఎంపిటిసి సోని లఖ్య,లాచ్చ,రఘుపతి,కొర్ర క్రిష్ణ,హనుమ, దశరథ్,తదితరులు పాల్గొన్నారు.

## యాచారంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమ దృశ్యం

**యాచారం, నవంబర్ 7 ప్రభాతవార్త**
యాచారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987వ సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ ఆత్మీయ సమ్మేళనం లక్ష్మీ సత్యనారాయణ గార్డెన్‌లో నిర్వహించారు. 35 ఏళ్ల తరువాత పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకోవడం వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. ఒకరిపై ఒకరు ఆత్మాభిమానం చాటుకుంటూ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్ధి దశలో ఉన్నప్పుడు వారి అనుభూతులను ఆత్మీయ సమ్మేళనంలో పంచుకున్నారు. కొంత మంది పూర్వ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు కుటుంబ సమేతంగా పాల్గొని పాత జ్ఞాపకాలను నెమరువేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారికి చదువు అందించిన ప్రధానోపాధ్యాయుడు సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు జగన్‌మోహన్ రావు, యాదగిరిరెడ్డి, విష్ణుమూర్తి, నరసింహ, సీనియర్ ఉపాధ్యాయులు ముత్యాలు, పూర్వ విద్యార్థులు అబ్బయ్య, లక్ష్మణ్, కృష్ణ, జంగయ్య, రంగారెడ్డి, రాములు, దశరథ, రాణి, శోభ, స్వరూప, ప్రభావతితో పాటు మరో 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తహసీల్దార్‌గా ప్రవీణ్ కుమార్ ఉద్యోగ బాధ్యతలు

**యాచారం, నవంబర్ 7 ప్రభాతవార్త**
యాచారం మండల నూతన డిప్యూటీ తహసీల్దార్‌గా జి. ప్రవీణ్‌కుమార్ సోమవారం ఉద్యోగ భాద్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న డిప్యూటీ తహసీల్దార్ వినోద్‌కుమార్ కడ్తాల్ మండలానికి బదిలీపై వెళ్లారు. నూతన డిప్యూటీ తహసీల్దార్ మహేశ్వరం మండలం నుండి ఇక్కడకు రావడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్‌కు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. భూ సమస్యలపై ఎలాంటి ఫిర్యాధులు అందినా తాను పరిష్కరించడానికి నిరంతరం పనిచేస్తానని ఆయన తెలిపారు.

## ధనుర్వాతం, డిఫ్తీరియా నివారణకు విద్యార్థులకు వ్యాక్సిన్ పంపిణీ

**యాచారం, నవంబర్ 7 ప్రభాతవార్త**
మండల కేంద్రంలో ఉన్న ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో ధనుర్వాతం, డిఫ్తీరియా నివారణకు విద్యార్థులకు సోమవారం ఉచితంగా వైద్య సిబ్బంది వ్యాక్సిన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని చింతపట్ల, మొండిగౌరెల్లి కస్తూరిభా పాఠశాలల్లో విద్యార్ధినిలకు వ్యాక్సిన్ వేశారు. పాఠశాలల్లో చదివే విద్యార్థులు 10-16 సంవత్సరాల వారంతా తప్పకుండా వ్యాక్సిన్ తీసుకోవాలని వైద్య సిబ్బంది సూచించారు. మండల వ్యాప్తంగా 1800లకు పైగా లక్ష్యంగా వ్యాక్సిన్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్‌వైజర్ శ్రీనివాస్, శోభ, విజయ, ఎఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

## కల్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కుల పంపిణీ



మూడుచింతలపల్లి మండలంలో కల్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి, పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, ఎంపిపి వి.హారికమురళీగౌడ్, ఎంసిపల్లి సర్పంచు జామ్ రవి, డిసిఎంఎస్ వైస్‌ఛైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు

**శామీర్‌పేట, నవంబరు 7, ప్రభాతవార్త**

మూడుచింతలపల్లి మండలంలో కల్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కులను రాష్ట్ర మంత్రి సిహెచ్ మల్లారెడ్డి విచ్చేసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. సోమవారం మూడుచింతలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మండలానికి సంబంధించిన కల్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. 20 మందికి కల్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ ఆడబిడ్డ వివాహాలకు ఆర్థికంగ ఆదుకోవటానికి రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి,షాదిముబారక్ పథకాన్ని అందిస్తుందన్నారు. రాష్ట్రప్రభుత్వం పేదల కోసం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, ఎంపిపి వి.హారిక మురళీగౌడ్, గ్రామ సర్పంచు జామ్ రవి, డిసిఎంఎస్ వైస్‌ఛైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, మండల తహసీల్దార్ వాణిరెడ్డి, మాజీ ఛైర్మన్ వంగ పెంటారెడ్డి, పలువురు సర్పంచులు, ఎంపిటిసి, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, తదితరులు

## ప్రయాణికులను సురక్షితంగా ఆటో డ్రైవర్లు గమ్యస్థానాలకు చేర్చాలి



మేడ్చల్ ఎస్ఐ మురళీధర్‌రావును సన్మానించిన ఆటో కార్మికులు

**మేడ్చల్, నవంబర్ 7. ప్రభాతవార్త :**

ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసే బాధ్యత ఆటో డ్రైవర్లపై ఉందని మేడ్చల్ ఎస్ఐ మురళీధర్ రావు అన్నారు. మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని కిష్టాపూర్‌లోని 4వ వార్డులో టీఆర్‌ఎస్‌కేవీ జెండవిష్కరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎస్ఐ మాట్లాడుతూ ప్రయాణికులకు క్షేమంగా తమ గమ్య స్థానాలకు చేరేందుకు గానురోడ్డుపై ఆటోలను సక్రమంగా నడిపించాలని, అదే విదంగా పరిదికి మించి ప్రయాణికులను ఆటో ఎక్కించరాదని, అందరు డ్రైవర్లు లైసెన్‌లు పొంది ఉండాలని అన్నారు. ఆటో యూనియన్ అధ్యక్షుడు విజయ్‌రావు మాట్లాడుతూ టీఆర్‌ఎస్‌కేవీ ఏర్పడిన నాటి నుండి ఆటో కార్మికుల సమస్యలను తీర్చుకుంటున్నామని, కొన్ని సందర్భాలల్లో ప్రభుత్వం మాకు సహకరించి తోడ్పాటు అందించాల్సిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ గణేష్, పూడూర్ సొసైటీ డైరెక్టర్ సత్యనారాయణరెడ్డి, ఆటో యూనియన్ నాయకులు శ్యాం, రాజు, మహేష్, శివాజి, గణేష్, రజనీకాంత్, వెంకటేష్, తిరుమల రావు, నర్సింహ, మోహన్, శ్రీనివాస్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సీలను సందర్శించిన జిల్లా వైద్యాధికారి



ఫైలేరియా బాధితులకు పరిశుభ్రత కిట్లను పంపిణీ చేస్తున్న జిల్లా వైద్యాధికారి

**కొడంగల్,నవంబర్ 7ప్రభాతవార్త**

కొడంగల్ నియోజకవర్గంలోని అంగడిరైచూర్,దౌల్తాబాద్‌లో గల ప్రభుత్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్యాధికారి పల్వన్‌కుమార్ సందర్శించారు.సోమవారం ఆయా పిహెచ్‌సీల్లో రికార్డులను పరిశీలించి ఆయా వైద్య కేంద్రాల్లో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి పలు సూచనలు,సలహాలు చేశారు.అనంతరం బహిరంగ ధూమపానంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు.అలాగే ఫైలేరియా బాధితులకు పరిశుభ్రత కిట్లను పంపిణీ చేశారు.అనంతరం టీడీ ప్రోగ్రాంలో భాగంగా స్థానిక జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో 10-16 సంవత్సరాల్లోపు పిల్లలకు టీడీ వ్యాక్సిన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రవీంద్రయాదవ్‌తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు తీర్పుపై టీబీఎస్ఎస్ హర్షం

**కొడంగల్,నవంబర్ 7ప్రభాతవార్త**

ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు కేంద్ర ప్రభుత్వం కల్పించిన 10శాతం రిజర్వేషన్‌లపై సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై కొడంగల్ తాలూకా బ్రహ్మణ సేవా సమితి హర్షం వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా సమితి ముఖ్య నాయకులు లోకూర్తి జయతీర్థాచారీ, కిట్టు స్వామి,లక్ష్మీనారాయణజ్యోషి,ప్రహ్లాదాచారీ తదితరులు మాట్లాడుతు 103వ రాజ్యాంగ సవరణ ద్వారా అగ్ర వర్ణాల్లో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వ ఉద్యోగాలు,విద్యా సంస్థల్లో 2019 సార్వత్రిక ఎన్నికల ముందు కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్‌లు కల్పించగా దీన్ని సవాల చేస్తు సుప్రీంకోర్టులో పలు పిటిషన్‌లు దాఖలయ్యాయని వారు తెలిపారు.దాఖలు చేసిన పిటిషన్‌లో 1992లో 50శాతం రిజర్వేషన్‌ల పరిమితి విధించిన సుప్రీంకోర్టు పరిమితి దాటి ఈ కోటాను ఎలా ఇస్తుందని,ఇది రాజ్యాంగ విరుద్దమని పిటిషనర్‌లు కోర్టును ప్రశ్నించారని టీబీఎస్ఎస్ నాయకులు తెలిపారు.సుదీర్ఘ విచారణ జరిపిన 5 గురు సభ్యులు గల రాజ్యాంగ ధర్మాసనం ఈ రిజర్వేషన్‌ను సోమవారం సమర్థించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.ఈ చారిత్రాత్మక తీర్పు వల్ల ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఎంతో మేలు చేకూరుతుందని వారు తెలిపారు.

## టిఆర్ఎస్‌లో చేరిన అంబేద్కర్ సంఘాల నాయకులు

**కొడంగల్ రూరల్, నవంబరు 7 (పభాతవార్త):**

ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో కోస్గి, మద్దూర్, దౌల్తాబాద్ మండలాలకు చెందిన అంబేద్కర్ సంఘాల నాయకులు టీఆర్ఎస్‌లో చేరారు. సోమవారం కొడంగల్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో ఆయా మండలాలకు చెందిన దాదాపు 140 మంది అంబేద్కర్ ప్రజాసంఘాల నాయకులు టీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువాలతో ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్, వెంకట్‌రెడ్డి, నరోత్తంరెడ్డి, తుప్పలి అశోక్, దస్తప్ప, జగన్‌మోహన్, రమేశ్‌బాబు, మాజీ సర్పంచ్ రమేశ్ బాబు తదితరులు పాల్గొన్నారు.



టీఆర్ఎస్‌లో చేరిన అంబేద్కర్ సంఘాల నాయకులతో ఎమ్మెల్యే

# మంబాపూర్‌లో పారిశుధ్య లోపం

-దుర్గంధభరితంగా మారిన మురుగు కాలువలు
-పట్టించుకోని ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు



శిథిలమైన ఇంటిని ఎంపిడిఓకు చూపుతున్న ఎస్.నారాయన్‌రెడ్డి



చెత్తచెదారంతో 10 వార్డులోని మురుగు కాలువ

**పెద్దేముల్, నవంబరు 7, ప్రభాతవార్త:**

గ్రామాలు అభివృద్ధి చెందాలన్న లక్ష్యంలో ప్రభుత్వం లక్షలాది రూపాయిలు నిధులు మంజూరు చేసిన ఫలితం లేకుండా పోతోంది. పాలకుల, సంబందిత అధికారుల నిర్లక్ష కారణంగా అభివృద్ధి కుంటుపడుతోంది. పెద్దేముల్ మండలంలోని మంబాపూర్‌లో పారిశుద్ద లోపంతో మురుగు కాలువలు దుర్గంధ భరితంగా మారాయి. అక్కడక్కడ మురుగు కాలువలో చెత్తచెదారం నిండటంతో మురుగు నీరంతా వీదుల గుండా పారుతోంది. ఫలితంగా దోమలు, ఈగల, పందుల మోతతో వీధులు కంపుకొడుతున్నాయి. మురుగు నీరు నిలువ ఉండటం వల్ల దోమలు,ఈగల స్వైరవిహారం చేయడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఇళ్ళ మధ్యలో పురాతన భవనాలు నేలమట్టమైన వాటిని తొలగించకపోవడంతో విష కీటకాలు సంచరిస్తున్నాయి. దీంతో ప్రజలు భయాందోళనలకు గురువుతున్నారు. పలుమార్లు ప్రజాప్రతినిధులకు, సంబందిత అధికారులకు విన్నవించిన ఫలితం లేకపోయిందని మండల టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎస్.నారాయన్‌రెడ్డి ఆరోపించారు. తాము పదే పదే విన్నవించిన పట్టించుకోవడం లేదంటే, మరి సామాన్యుల పరిస్థితి ఎందోనని ఆందోళన వ్యక్తంచేశారు. ఇట్టి విషయాన్ని యంపిడిఓ లక్ష్మప్పకు ఆయన పిర్యాదు చేసారు. సోమవారం యంపిడిఓ లక్ష్మప్ప మంబాపూర్ గ్రామంలోని వీదులు, మురుగు కాలువలను పరిశీలించారు. సంబందికులపై తగు చర్యలు తీసుకుంటామని యంపిడిఓ హామీ ఇచ్చారు.

# షాద్‌నగర్ మున్సిపల్‌లో ఘననీయమైన అభివృద్ధి

- షాద్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్ నరేందర్
- చిల్లర రాజకీయాలు మానుకుంటే మంచిదని చురకలు



మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న ఛైర్మన్ నరేందర్.

**షాద్‌నగర్, నవంబర్ 7, (ప్రభాతవార్త) :**

షాదనగర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో ఘననీయమైన అభివృద్ధి జరుగుతుందని, కొంత మంది చిల్లర రాజకీయాల కోసం పాకులాడుతూ మున్సిపల్‌ను విమర్శిస్తున్నారని అలాంటి వారు ఒక్కసారి మున్సిపల్‌లో జరుగుతున్న అభివృద్ధిని చూసి మాట్లాడాలని ఆయన ఎద్దేవా చేశారు. షాద్‌నగర్ పట్టణంలోని కింగ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ పక్కన ఇటీవలే డ్రైనేజీ కాలువలో పడి మృతి చెందిన నిసార్ కుమారుడి కుటుంబాన్ని మున్సిపల్ ఛైర్మన్ నరేందర్ టీఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులతో కలిసి సోమవారం పరామర్శించారు. మురుగు నీటి కాలువలో పడి చిన్నారి మృతి చెందడం చాలా బాధకరమైన విషయమని వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఛైర్మన్ నరేందర్ మాట్లాడుతూ... కొంతమంది నాయకులు మున్సిపల్‌పై అజ్ఞానంతో విమర్శలు చేస్తున్నారని, కేవలం రాజకీయ లబ్ధికోసం చిల్లర రాజకీయలు చేస్తున్నారని, వాస్తవలు తెలుసుకొని మాట్లాడాలని ఆయన చురకలు అంటించారు. మున్సిపాల్ ఘననీయమైన అభివృద్ధి చెందుతుందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా డ్రైనేజీ కాలువలను నిర్మింస్తున్నామని అన్నారు. ఒక కోటి రూపాయలకు పైగా నిధులతో డ్రైనేజీ కాలువ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని, ఇంకా టెండర్లు ఇతర ప్రక్రియ సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మరో పది, పదిహేను రోజుల్లో ఇక్కడ డ్రైనేజీ నిర్మాణం పనులు ప్రారంభిస్తామని ఛైర్మన్ స్పష్టం చేశారు. ఇప్పటికే పట్టణంలో కోట్లాది రూపాయలతో డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ప్రతిపక్ష నాయకులు అభివృద్ధిని చూసి మాట్లాడాలని, రాజకీయ లబ్ధికోసం మున్సిపల్‌పై నిందలు వేయడం సబబు కాదని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్‌కు బడ్జెట్ లేకపోయినప్పటికీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ చొరవతో ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేయించి పట్టణాన్ని అభివృద్ధి పరుస్తున్నామని అన్నారు.

**మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం**

షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని కింగ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ వెనుక డ్రైనేజీ మురుగు నీటిలో వలస కార్మికుడు నిసార్ కుమారుడు పడి మృతిచెందాడం చాలా బాధకరమైన విషయమని షాద్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్ నరేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 20వేల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మురుగునీటి కాలువ పరిసరాలను పరిశీలించి రూ. 1కోటి రూపాలయతో డ్రైనేజీ కాలువ పనులను పది, పదిహేను రోజులలో ప్రారంభిస్తామని ఆయన కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యుగంధర్, చెట్ల నర్సింహ, జమృత్‌ఖాన్, గౌస్‌జానీ, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిధులివ్వండి

-మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రాజిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ రాజిరెడ్డి.

**దోమ.నవంబర్ 7 ప్రభాతవార్త :**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీలకు వెంటనే నిదులు మంజూరు చేయాలని దోమ మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కె.రాజిరెడ్డి అన్నారు. సోమవారం దోమ మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్పంచ్‌లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....ఈ సంవత్సరం పంచాయతీలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిదులు రాక పంచాయతీల పాలన అగమ్యగోచరంగా తయారైందని మండల సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. మండలములో 36 పంచాయతీలో కూడనిదులు లేవని అన్నారు.గ్రామ పంచాయతీల్లో ఉపాదిహామి పథకం,పంచాయతీ నిదులు ద్వారా చేసిన పనులకు వెంటనేబిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.2022.23 సంవత్సరానికి పంచాయతీలకు రావలసిన గ్రాంట్స్ వెంటనేవిడుదల చేయాలని అన్నారు.రాష్ట్ర ఎస్ఎఫ్‌సి నెలవారి నాలుగు విడతల నిదులు వెంటనే అందిచాలని అన్నారు. ఉపాదిహామి పథకంలో చేసిన సిసి రోడ్ల పనులకు సంబందించిన బిల్లులు అందించాలని తెలిపారు.ట్రాక్టర్,ఈఎంఐకిస్తుల నిదులు వచ్చేవరకు ఫైనాన్స్ కంపెనీలు పంచాయతీలకు రాకుండా జిల్లా అదికారులు చొరవ తీసుకోవాలనిమండల సర్పంచ్‌లు తెలిపారు.పంచాయతీలకు నిదులు వచ్చేందుకు జిల్లా కలెక్టర్, డిపివో,కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి,పర్గి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డిలతో చర్చించి నిదులు వచ్చేందుకు కృషి చేస్తామని మండల సర్పంచ్‌ల అద్యక్షులు రాజిరెడ్డి, ప్రదానకార్యదర్శి దోర్నపల్లి యాదయ్యసాగర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి

- జిల్లా అదనపు కలెక్టర్ తిరుపతిరావు



ప్రజావాణిలో ధరఖాస్తులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ తిరుపతిరావు.

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్ 7, (ప్రభాతవార్త) :**

ప్రజా సమస్యలు పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ తిరుపతిరావు అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణిలో భాగంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను అదనపు కలెక్టర్ తిరుపతిరావు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధరఖాస్తు చేస్తే సమస్య త్వరగా పరిష్కారం అవుతుందనే నమ్మకంతో ప్రజలు ప్రజావాణికి వచ్చి తమ సమస్యలను ఫిర్యాదు రూపంలో ఇస్తారని, ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సంబంధిత జిల్లా అధికారులు పరిశీలించి పరిస్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. శాఖల వారిగా వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు పరిశీలించి పరిష్కారానికిచర్యలు తీసుకోవాలని అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 55 ధరఖాస్తులు రావడం జరిగిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వార్డుమెంబర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పట్నం



వార్డుసభ్యులు కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

**బొంరాస్‌పేట్,నవంబర్7,ప్రభాతవార్త :**

బొంరాస్‌పేట్ మండలం నాందార్‌పూర్ గ్రామాని చెందిన బిఆర్ఎస్ పార్టీ3వ వార్డుసభ్యులు బోయిని వెంకటమ్మ ఆనారోగ్యంతో ఇటివల చికిత్స పొందుతూ మృతి చెందిన విషయంను తెలుసుకున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సోమవారం వారి ఇంటికి వెళ్ళి కుటుంబసభ్యులను పరామర్శించారు.వారికి ధైర్యం చెప్పి కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటానని అన్నారు.అనంతరం గ్రామంలో మైబుస్వన్ల పిర్ల ఉత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు యాదగిరి,మహేందర్‌రెడ్డి,టీటీ రాముకాయక్, గ్రామ సర్పంచ్ వెంకట్‌రెడ్డి,అధ్యక్షులు వెంకటయ్య, మల్లేష్‌గౌడ్, అబ్దుల్లా, వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఆదుకోవడం అభినందనీయం

-మేడ్చల్ ఎంపిపి రజిత, జడ్పీటిసి శైలజ



ఎల్లంపేటలో నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్న ఎంపిపి రజిత, జడ్పీటిసి శైలజ

**మేడ్చల్, నవంబర్ 7. ప్రభాతవార్త :**

నిరుపేదలకు ఆదుకునేందుకు గాను జెసిఐ, నెస్లే ఇండియా స్వచ్ఛంద సంస్థ చేపడుతున్న సేవలు అభినందనీయమని మేడ్చల్ ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి, జడ్పీటిసి శైలజ విజయనందరెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని ఎల్లంపేట గ్రామంలో సోమవారం జెసిఐ. నెస్లే ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్రామ పేదలకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో ఉన్న కడు నిరుపేదలకు సంస్థ ఆధ్వర్యంలో సపలు రకాల సేవలు అందిస్తూ వారిని ఆదుకుంటున్నారని అన్నారు. ఈ అవకాశాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దాతలు కూడ ముందుకు వచ్చి సేవల అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గణేష్, వైస్ ఎంపిపి గోపని వెంకటేష్, స్థానిక ఎంపిటిసి కుమార్ యాదవ్, వార్డు సభ్యులతో పాలు నెస్లే ఇండియా కార్పొరేట్ అఫైర్స్ మేనేజర్ వసీం అహమ్మద్, జెసిఐ ఇండియా ఫౌండేషన్ డైరెక్టర్ హర్షవర్ధన్‌రెడ్డి, తెలంగాణ శాఖ అధ్యక్షుడు రమేష్, హైదరాబాద్ చాలెంజర్స్ అధ్యక్షుడు శైలజా శేఖర్, జోన్ ఆఫీసర్, ప్రాజెక్టు కో ఆర్డినేటర్ విశ్వేశ్వర్ రావు, రవి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిషనర్‌ను కలిసిన కాంగ్రెస్ కౌన్సిలర్లు



కమిషనర్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ కౌన్సిలర్లు

**షాద్‌నగర్, నవంబర్ 7, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ మున్సిపల్ కమీషనర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సి.హెచ్.వెంకన్నను కాంగ్రెస్ పార్టీకి చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు శాంతమ్మ(సుధీర్), శ్రీనివాస్‌లు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమీషనర్‌ను శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేకంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... షాద్‌నగర్ పట్టణ అభివృద్ధి కోసం కృషి చేయాలని కమీషనర్‌ను కోరారు. సానుకూలంగా స్పందించిన కమీషనర్ అందరి సహాయ సహకారాలతో మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.

## లక్ష్మాపూర్ గ్రామాన్ని సందర్శించిన మంత్రి



లక్ష్మాపూర్ గ్రామంలో మాజీ ఎంపిపి సింగం సత్యనారాయణ, గ్రామ సర్పంచు సింగం అంజనేయులు ల మాతృమూర్తి ఇటీవల మృతిచెందటంతో వారికి సానుబూతి తెలిపిన రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి, పాల్గొన్న తదితరులు

**శామీర్‌పేట, నవంబరు 7, ప్రభాతవార్త**

లక్ష్మాపూర్ గ్రామాన్ని సోమవారం రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి సందర్శించారు. మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో శామీర్‌పేట ఉమ్మడి మండల మాజీ ఎంపిపి సింగం సత్యనారాయణ, లక్ష్మాపూర్ గ్రామ సర్పంచు సింగం అంజనేయులు ల మాతృమూర్తి ఇటీవల మృతిచెందటంతో వారి నివాసానికి మంత్రి మల్లారెడ్డి వారి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుబూతిని తెలియజేశారు. మాజీ ఎంపిపి సింగం సత్యనారాయణను, గ్రామ సర్పంచు సింగం అంజనేయులు, వారి సోదరుడు సింగం కృష్ణలతో మంత్రి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి వెంట పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నూతన్‌కల్ గ్రామ పంచాయతీలో డిఎల్‌పివో స్మిత విచారణ



నూతన్‌కల్ గ్రామంలో విచారణ చేపట్టిన డిఎల్‌పివో స్మిత

**మేడ్చల్, నవంబర్ 7. ప్రభాతవార్త :**

జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు నూతన్‌కల్ గ్రామంలో డివిజనల్ పంచాయతీ అధికారిని స్మిత సోమవారం విచారణ చేపట్టారు. వివరాల ప్రకారం మేడ్చల్ మండలంలోని నూతన్‌కల్ గ్రామంలో 2016=17వ సంవత్సరంలో మంచినీటి ఎద్దడికి సంబందించి అక్రమ బిల్లులు పెట్టి పెద్ద మొత్తంలో అవకతవకలకు పద్దారని ఆరోపిస్తూ గ్రామానికి చెందిన దొంగల వెంకట్‌రెడ్డి ఇటీవల ఇచ్చిన ఫిర్యాదు మేరకు డీపీవో స్పందించి విచారణ జరుపాలను డీఎల్‌పీవోను ఆదేశించారు. కాగ ఈ విషయమై సోమవారం గ్రామ పంచాయతీలో డీఎల్‌పివో స్మిత విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా సంవత్సరాల్లో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మంచినీటి సరఫరాకు గాను గ్రామ పంచాయతీ ద్వార ట్యాంకర్లతో పంపిణీ చేసిన విషయంలో ఎక్కువ మొత్తంలో నిధులు డ్రా చేశారని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు ఎలాంటి సంబందం లేకుండా బిల్లులు డ్రా చేయడానికి ఎంబీలు ఎలా తయారు చేశారో ఫిర్యాదుదారుడు విచారణ అధికారికి తెలిపాడు. అవకతవకలు పాల్పడి వారితో పాటు బిల్లులు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరాడు.

## దివ్యాంగులకు ప్రత్యేక వైద్య శిబిరం

-మండల విద్యాధికారి రాంరెడ్డి

**బొంరాస్‌పేట్,నవంబర్7,ప్రభాతవార్త :** తెలంగాణ సమగ్ర శిక్ష హైదరాబాద్,అలిముకో ఆధ్వర్యంలో నవంబర్ 9వ తేదిజిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లా కేంద్రంలో దివ్యాంగుల కొరకు ప్రత్యేకంగా వైద్యశిబిరం ఏర్పాటు చేయనున్నారని ఎంఈఓ రాంరెడ్డి అన్నారు.ఈ విబిరంలో దివ్యాంగులను పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా ఉపకరణాలను అందజేయడం జరుగుతుందని అన్నారు.వైద్యశిబిరంకు హజరయ్యేవారు ఆధార్‌కార్డు,ఆదాయ ధ్రువీకరణ పత్రం,రేషన్‌కార్డు జీరాక్స్‌లు,సదరం సర్టిఫికేట్ అందులో 40% కంటే ఎక్కువగా వైకల్యం ఉండాలి.సదరం సర్టిఫికేట్ లేనివారు ప్రభుత్వ వైద్యుని నుండి సర్టిఫికేట్ పొంది,దానిపైన మండల ఎంఈఓ లేదా ప్రధానోపాధ్యాయుల ద్వార ధ్రువీకరించి తీసుకురావాలి.వైకల్యం కనిపించే విధంగా రెండు పాస్‌పోర్టు సైజు ఫోటోలు,వయస్సు 0 నుండి 18 సంవత్సరాలు గల దివ్యాంగులు అర్హులు అన్నారు.విద్యాధికారులు,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అర్హులైన దివ్యాంగులు సద్వినియోగం చేసుకునేందుకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి,వేణుగోపాల్ పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత ఎక్స్‌రే శిబిరం



ఎక్స్ రే పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులు.

**బొంరాస్‌పేట్,నవంబర్7,ప్రభాతవార్త :**

బొంరాస్‌పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం నాడు ఉచిత ఎక్స్‌రే శిబిరం నిర్వహించడం జరిగిందని ముఖ్యఅతిథులుగా జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పాల్వన్ కుమార్,డిప్యూటీ డిఎంఎచ్ఓ డాక్టర్ రవీంద్ర యాదవ్,డాక్టర్ ధరణికుమార్ పాల్గొన్నారు.అనంతరం కొడంగల్,దౌల్తాబాద్ మండలలో పర్యటించి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు అందుతున్న వైద్యసదుపాయాలను వారు పరిశీలించారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో మొత్తం 160 మందిని పరీక్షించగా 6మందికి టిబి పాజిటివ్ రావడం జరిగిందని డాక్టర్ అరుణ్‌కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత చేపపిల్లల పంపిణీతో మత్స్యకారులకు ఉపాధి

-ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

**బొంరాస్‌పేట్,నవంబర్7,ప్రభాతవార్త :** ఉచిత చేపపిల్లల పంపిణీతో మత్స్యకారులకు ఉపాధి లభిస్తుందని బొంరాస్‌పేట్,కొడంగల్ మండలల్లో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి చెరువులలో చేపపిల్లలను వదిలారు. కొడంగల్, బొంరాస్‌పేట్ మండలంలోని బొంరాస్‌పేట్ పెద్దచెరువు,కాకరవాణి ప్రాజెక్టు ఏర్పుమళ్ళ,చౌదర్‌పల్లి గ్రామాల్లో చెరువులలో చేపపిల్లలను వదిలారు. చౌదర్‌పల్లిలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఉచిత చేపపిల్లల పంపిణీ పథకం లేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం 100% సబ్సిడీతో ఉచితంగా చేపపిల్లలను పింపిణీ చేస్తుందన్నారు.మత్స్యకారులు పెద్దచేపపిల్లలను మాత్రమే చెరువులలో వదిలాలి అన్నారు.వాటిని అమ్మడం ద్వార మత్స్యకారులు ఉపాధిని పొందవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు యాదగిరి,జడ్‌పిటీసి అరుణదేషు,ఎంపిపి హేమీబాయి,అధికారప్రతినిధి టీటీ రాముకాయక్,వైస్‌ఎంపిపి సుదర్శన్‌రెడ్డి,సర్పంచ్ పార్వతమ్మ,ఎంపిటీసి వెంకటమ్మ,జిల్లా మత్స్యశాఖ అధికారి(ఎడి)శరితరెడ్డి,జడ్‌పిటీసి నాగరాణి, మున్సిపల్ కౌన్సిలర్ నరసింహ యాదవ్,మున్సిపల్ వైస్‌ఛైర్మన్ ఉషా రాజేందర్,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కాస్సన్నపల్లి కిష్టప్ప,ఎంట్ల మల్లయ్య, బాల్‌రాజ్,మొగులప్ప,కురుమయ్య,బలరాం,పకీరప్ప, ఆనంద్ పాల్గొన్నారు.



చేపపిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే పట్నం.